ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/


www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
బుధవారం 9 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 23 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఆరోజు మాంసాహార షాపులు బంద్ !



## ఈదురు గాలులు.. వడగండ్ల వాన
# అన్నదాతకు కన్నీళ్లు





**హైదరాబాద్, ఏప్రిల్ 8 (అక్షరం న్యూస్)**
మృదుల గోవిందరావుపేట మండలంలో ఈదురు గాలులు విలయతాండవం చేశాయి. కంటిరెప్ప కొట్టేంత లోపే గాలివాన బీభత్సాన్ని సృష్టించింది.ఒక్కరోజు క్రితం వరకు పచ్చటి పంటలతో కళకళలాడిన గ్రామాలు వడ్ల గింజలు రాలిపోయి చెల్లాచెదిరై కనిపిస్తున్నాయి.సోమవారం సాయంత్రం 6 గంటల సమీపంలో వచ్చిన ఈదురు గాలి, వడగండ్ల వర్షం కేవలం చెట్లనే కాదు, ప్రజల ఆశల్ని కూడా నేలకొరిగించింది. భారీ గాలులు వడగండ్ల వర్షంతో ప్రజలు భయంతో ఆందోళనకు గురయ్యారు. ఈనెల 3న భారీ వర్షం వడగండ్ల వానకు చాలా వరి పొలాలు దెబ్బతిన్నాయి. మిగిలిన పంట నైనా కోసుకుందాం అనేసరికి భారీ గాలులు వడగండ్ల వర్షానికి పంట పూర్తిగా దెబ్బతినిపోయింది.రాళ్ల వర్షానికి వరి గింజలు మొత్తం నేలరాలాయి. రైతుల పాలిట పకృతి శాపంగా మారింది. మండలంలోని చాలా గ్రామాలలో రేకులు, పూరి గుడిసెల ఇల్లు చాలా వరకు దెబ్బ తిన్నాయి. ఇంటిపై రేకులు లేచిపోయి ఎక్కడో దూరంగా పడిపోయాయి. చాలా గ్రామాల్లో ఈదురుగాళ్లకు ఇండ్లపై చెట్లు కూడా కులాయి.మేడారం పస్రా రహదారిలో గాలులకు చెట్లు విరిగిపడ్డాయి. ఈ క్రమంలో పసర ఎస్ఐ కమలాకర్ చెట్లను తొలగించారు. కోటగడ్డ గ్రామానికి చెందిన పసునూరి రాంబాబు అనే రైతు యాసంగిలో వేయి పది పంటను సాగు చేశాడు నిన్న సాయంత్రం కురిసిన వడగండ్ల వర్షానికి వరి గింజలు మొత్తం నేలరాలాయి దాదాపుగా నాలుగు లక్షల పెట్టుబడి పెట్టి నష్టపోయానని రైతు ఆవేదన చెందాడు.

## కేవలం పది నిమిషాల్లోనే
# రిజిస్ట్రేషన్...
## ప్రారంభ తేదీ ఇదే



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (అక్షరం న్యూస్)**
రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరతగతిన పూర్తి అయ్యేందుకు సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టింది రాష్ట్ర సర్కార్ రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్స్ విధానాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇక నుంచి స్లాట్ బుకింగ్స్‌తో రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఈనెల 10 నుంచి రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ విధానం అమలులోకి రానుందని తెలిపారు. ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేయనున్నట్లు చెప్పారు. చట్టసవరణతో డబుల్ రిజిస్ట్రేషన్‌కు చెక్ పెట్టనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్లకు దాదాపు 45 నిమిషాలు పడుతోంది. ఇప్పుడు స్లాట్ బుకింగ్స్ విధానంతో కేవలం 10 నుంచి 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అయ్యే వెసులుబాటు కల్పించింది ప్రభుత్వం.కాగా.. ప్రజలకు పారదర్శక, అవినీతిరహితంగా మరింత మెరుగైన సేవలను సమర్థవంతంగా అందించేందుకుగాను ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానంలో రిజిస్ట్రేషన్లు జరిగేలా ఏర్పాట్లు చేస్తోంది. ఇటీవల స్టాంపులు, రిజిస్ట్రేషన్ల

## తెలంగాణ అతిథ్యానికి వన్నె తెచ్చేలా
# మిస్ వరల్డ్ పోటీలు..

**హైదరాబాద్ రానున్న 120 దేశాల మోడల్స్?**
**చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్.**
**చౌమొహల్ల ప్యాలెస్ లో వెల్కమ్ డిన్నర్**
**స్వాగత ఏర్పాట్లపై అధికారుల సమీక్ష**



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (అక్షరం న్యూస్)**

తెలంగాణ టూరిజం బ్రాండ్ పెరిగేలా, తెలంగాణ అతిథ్యానికి వన్నె తెచ్చేలా మిస్? వరల్డ్? పోటీలు ఉండాలని తెలంగాణ టూరిజం సెక్రటరీ స్మితా సభర్వాల్ అధికారులకు దిశానిర్దేశం. స్వాగత ఏర్పాట్లపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. వచ్చే నెల (మే) 7 నుంచి 31 వరకు 72వ మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.

ఈ పోటీల్లో 120 దేశాలకు చెందిన మోడల్స్? పాల్గొంటారు. వారు మే 6, 7న హైదరాబాద్ కు? చేరుకుంటారు. దీంతో వారి రాక సందర్భంగా చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్, చౌమొహల్లా ప్యాలెస్ లో

## దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల
# దోషులకు ఉరి శిక్ష

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (అక్షరం న్యూస్)**
దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో దోషులు వేసిన పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. అంతేకాదు.. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పును సమర్థించింది. జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధతో కూడిన ధర్మాసనం.. దోషులందరికీ ఉరిశిక్షను ఖరారు చేస్తూ తీర్పునిచ్చింది. కాగా.. 2013, ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లో వరుస బాంబు పేలుళ్ల కేసుపై ఎన్ఐఏ సుదీర్ఘంగా విచారణ జరిపింది.
2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు తీర్పు ఇచ్చింది



## పవన్‌కు ఫోన్ చేసిన
# ప్రధాని మోదీ..
### కుమారుడు మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా..!



## మతపరమైన విభజనలతో ప్రజా
# సమస్యలు బేఖాతరు..
### బీజేపీపై ఏఐసీసీ సదస్సులో ఖర్గే



# ఆ టీచర్లకు న్యాయం చేయండి..
## రాష్ట్రపతి జోక్యం కోరుతూ రాహుల్ లేఖ

న్యూఢిల్లీ: పశ్చిమబెంగాల్‌లో 2016లో నిర్వహించిన టీచర్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియను రద్దు చేస్తూ కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును ఈనెల 3న సుప్రీంకోర్టు సమర్థించడంతో 25,000 మందికి పైగా టీచర్లు, సిబ్బంది ఉద్యోగాలు కోల్పోయారు. ఈ విషయంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
జోక్యం చేసుకోవాలని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ కోరారు. ఈ మేరకు రాష్ట్రపతికి ఆయన లేఖ రాశారు. సక్రమమైన రీతిలో ఎంపికైన టీచర్లను విధుల్లో కొనసాగేలా చూడాలని, వారికి న్యాయం చేయాలని రాష్ట్రపతిని కోరారు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియ రద్దు చేయడంతో వేలాది మంది అర్హులైన టీచర్లు ఉపాధి కోల్పోయినట్టు శిక్షక్ శిక్షకా అధికార్ మంచ్ ప్రతినిధులు తన దృష్టికి తెచ్చారని, రాష్ట్రపతి జోక్యం
౨





# ఆ టీచర్లకు న్యాయం చేయండి..

కోరుతూ లేఖ రాయాల్సిందిగా తనకు విజ్ఞప్తి చేశారని రాహుల్ ఆ లేఖలో పేర్కొన్నారు. మంచ్ ప్రతినిధుల విజ్ఞాపన పత్రం ప్రతిని కూడా రాహుల్ రాష్ట్రపతికి రాసిన లేఖకు జత చేశారు.టీచర్ల నియామక ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని గుర్తిస్తూ నియామక ప్రక్రియ చెల్లదని కోల్‌కతా హైకోర్టు తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు ఏప్రిల్ 3న సమర్థించింది. దీంతో టీచర్లు, సిబ్బంది ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తోంది. వారి ఆశలన్నీ అడియాశలయ్యే దశలో ఉన్నారు" అని రాహుల్ పేర్కొన్నారు. కొందరు అభ్యర్థులు సహజ ప్రక్రియలో ఎంపికయ్యారని, మరి కొందరు అనుచిత మార్గాల ద్వారా ఎంపికయ్యారని రెండు తీర్పుల్లోనూ (హైకోర్టు, సుప్రీంకోర్టు) ఉందని, అయితే రిక్రూట్‌మెంట్ ప్రక్రియతో కళంకితులతో పాటు, నిష్కళంకితులు కూడా ఉద్యోగాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. రిక్రూట్‌మెంట్‌లో ఎలాంటి అవకతవకలు జరిగినా ఖండించాల్సిందేనని, ఇందుకు పాల్పడిన వారికి శిక్షించాలని, అయితే సక్రమ రీతిలో ఎన్నికైన టీచర్లను సైతం కళంకిత టీచర్లతో సమానంగా శిక్షించడం తీవ్ర అన్యాయం చేయడం అవుతుందని రాహుల్ ఆ లేఖలో రాష్ట్రపతి దృష్టికి తెచ్చారు.

కళంకిత టీచర్లు సైతం సుమారు పదేళ్లుగా సేవలందిస్తున్నారని రాహుల్ గుర్తు చేశారు. టీచర్లందిరినీ ఉద్యోగాల నుంచి తొలగించడం వల్ల లక్షలాది మంది పాఠశాలల్లో విద్యార్థులకు చదువు చెప్పే వాళ్లు లేకుండా పోతారని, పిల్లల భవిష్యత్తుపై ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు ఇది శరాఘాతం అవుతుందని తెలిపారు. "మేడమ్... మీరు గతంలో టీచర్‌గా కూడా పనిచేశారు. టీచర్లు, వారి కుటుంబాలు, విద్యార్థుల కష్టాలు మీకు తెలియనివి కావు. వారి అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని టీచర్ల రిక్రూట్‌మెంట్‌లో సరైన రీతిలో ఎంపికైన వారిని విధుల్లో కొనసాగించేలా రాష్ట్ర ప్రభుత్వానికి సూచించాలని మిమ్మల్ని కోరుతున్నాను" అని రాష్ట్రపతికి రాసిన లేఖలో రాహుల్ పేర్కొన్నారు.

# పవన్‌కు ఫోన్ చేసిన ప్రధాని మోదీ..

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (అక్షరం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్‌లో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో చిక్కుకున్నాడు. సింగపూర్ స్కూల్‌లో చదువుకుంటున్న పవన్ కల్యాన్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్‌కి స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మార్క్ శంకర్ చేతులు, కాళ్ళకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో ఇబ్బందులకు గురయ్యాడు. మార్క్ శంకర్‌ను స్కూల్ సిబ్బంది వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఈ ప్రమాద ఘటనపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరా తీశారు. పవన్ కల్యాణ్‌కు ఫోన్ చేసిన ప్రదాని మోదీ, మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేశారు. అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారని ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

సింగపూర్ కాలమానం ప్రకారం ఈ ఉదయం 9:45 గంటలకు అగ్ని ప్రమాదం జరిగింది. 'రివర్ వ్యాలీ రోడ్ షాప్ హౌస్' బిల్డింగ్‌లో మంటలు చెలరేగాయి. అదే భవనంలోని స్కూల్‌లో మంటలు వ్యాపించాయి. ఈ ఘటనలో15-19 మంది విద్యార్థులు గాయపడగా, ఒకరు ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం. మార్క్ శంకర్‌కు ప్రాణహాని లేకుండా కాపాడిన సిబ్బందికి ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రమాదంపై సింగపూర్ డిఫెన్స్ ఫోర్స్ దర్యాప్తు చేస్తోంది. మరోవైపు పవన్ కుమారుడు త్వరగా కోలుకోవాలని జనసేన కార్యకర్తలు ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

# మతపరమైన విభజనలతో ప్రజా సమస్యలు బేఖాతరు..




అహ్మదాబాద్: భారతీయ జనతా పార్టీ పై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పక్కదారి పట్టించేందుకు "మతపరమైన విభజన"లకు బీజేపీ పాల్పడుతోందని అన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ మధ్య ఉన్న సత్సంబంధాలను వక్రీకరించడంతో పాటు అనేక మంది జాతి హీరోలను కించపరచేలా కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. దేశం కోసం 140 ఏళ్లుగా పోరాటం సాగిస్తూ, సేవలందిస్తు్న్న విశిష్ట చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని తప్పుపట్టారు. స్వాతంత్ర్య పోరాటంలో ఎలాంటి పాత్ర లేనివారు, చెప్పుకునేందుకు ఎలాంటి విజయాలు సాధించని వారే ఈ పనులకు పాల్పడుతున్నారని గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో మంగళవారంనాడు జరిగిన 84వ ఏఐసీసీ జాతీయ సదస్సు, సీడబ్ల్యూసీ సమావేశంలో ఖర్గే అన్నారు.

నెహ్రూ, పటేల్ ఒకే నాణానికి రెండు ముఖాలు

సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూల మధ్య ఎంతో గొప్ప సత్సంబంధాలు ఉండేవని, ఒకే నాణేనికి రెండు ముఖాల వంటివారని ఖర్గే చెప్పారు. అయితే ఈ ఇద్దరికీ పడేది కాదంటూ కొందరు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. పటేల్, నెహ్రూ మధ్య ఉన్న సత్సంబంధాలను చాటే ఎన్నో ఘటనలు, డాక్యుమెంట్లు ఉన్నాయన్నారు. సర్దార్ పటేల్ 1937లో గుజరాత్ విద్యాపీఠ్‌లో చేసిన ప్రసంగం ఇందుకో ఉదాహరణ అని చెప్పారు. పటేల్ పట్ల నెహ్రూకు ఎంతో గౌరవం ఉండేదని, ఆయన సలహా తీసుకునేందుకు స్వయంగా పటేల్ ఇంటికి వెళ్లేవారి, పటేల్ సౌలభ్యం కోసం ఆయన ఇంట్లో సీడబ్ల్యూసీ సమావేశం కూడా నిర్వహించారని ఖర్గే చెప్పారు.

ఆర్ఎస్ఎస్‌కు పటేల్ వ్యతిరేకం

ఆర్ఎస్ఎస్‌పై ఖర్గే విమర్శలు గుప్పిస్తూ, సర్దార్ పటేల్ ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకమని, ఆ సంస్థపై ఆయన నిషేధం కూడా విధించారని గుర్తుచేశారు. పటేల్ సిద్ధాంతాలు ఆర్ఎస్ఎస్ ఐడియాలజీకి పూర్తి విరుద్ధమని అన్నారు. అయితే ఇప్పుడు ఆ సంస్థకు చెందిన కొందరు పటేల్ వారసత్వాన్ని క్లెయిమ్ చేసుకోవడం నవ్వుపుట్టిస్తోందన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యంగ సభ సభ్యుని చేయడంలో గాంధీ, పటేల్ పాత్ర కీలకమని అన్నారు.

మహనీయుల గడ్డ గుజరాత్

గుజరాత్ పుట్టిన మహనీయులు ఎందరో కాంగ్రెస్ పేరును ప్రపంచానికి చాటారని ఖర్గే కొనియాడారు. మహాత్మాగాంధీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టి ఈ ఏడాదితో వందేళ్లయిందని తెలిపారు. 1924 డిసెంబర్‌లో కర్ణాటకలో జరిగిన బెళగవి కాంగ్రెస్ సదస్సులో మహాత్మాగాంధీ కాంగ్రెస్ అధ్యక్షుడయ్యారని చెప్పారు. గుజరాత్ నుంచే దాదాబాయ్ నౌరోజీ, మహాత్మాగాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి ప్రముఖులంతా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పనిచేశారని గుర్తుచేశారు. ఈ ఏడాది అక్టోబర్ 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంత్సుత్సవాన్ని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ జరుపుకోనుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సహకారం లేకుంటే రాజ్యాంగ రూపకల్పన జరిగి ఉండేది కాదని 1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో చేసిన చివరి ప్రసంగంలో డాక్టర్ అంబేద్కర్ పేర్కొన్నారని ఖర్గే గుర్తుచేసారు. రాజ్యాంగం రూపొందించినప్పుడు గాంధీజీ, నెహ్రూ, డాక్టర్ అంబేద్కర్‌ను ఆర్ఎస్ఎస్ విమర్శించిందని, వారి దిష్టిబొమ్మలను రామ్‌లీలా మైదాన్‌లో దగ్ధం చేసిందని అన్నారు. రాజ్యాంగం మనువాద సిద్ధాంతాల నుంచి ఎలాంటి స్ఫూర్తి పొందలేదని స్పష్టం చేశారు.

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పార్లమెంటులోని గాంధీ, అంబేద్కర్ విగ్రహాలను తరలించడం ద్వారా వారిని అమానపరిచిందని ఖర్గే విమర్శించారు. అంబేద్కర్ పేరును జపించే బదులు ఏ దేవుడిని స్మరించుకున్నా ఏడు జన్మలదాకా స్వర్గ ప్రాప్తి లభించేదని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా రాజ్యసభలో అవమానకర వ్యాఖ్యలు చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగం పట్ల గౌరవం ఉందని, రాజ్యాంగాన్ని ఎలా కాపాడుకోవాలో కూడా తెలుసునని స్పష్టం చేశారు. పటేల్ ఆలోచనను, సిద్ధాంతాలను, వారసత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకువెళ్తుందన్నారు. ఆ ఆలోచనతోనే సర్దార్ పటేల్ మ్యూజియంలో సీడబ్ల్యూసీ సదస్సు ఏర్పాటు చేశామని, ఆయనకు ఘనంగా నివాళు లర్పిస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తదితరలు ఈ సదస్సులో పాల్గొన్నారు.

# రీజినల్ రింగ్ రోడ్, మూసి పునర్జీవం ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలు..

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**సింగపూర్ ప్రతినిధి బృందంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**తెలంగాణతో ఆర్థిక సంబంధాల బలోపేతంపై ఆసక్తి: కాన్సుల్ జనరల్ ఎడ్గర్ పాంగ్**

హైదరాబాద్ : గ్రీన్ పవర్, రీజనల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవం, విద్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సింగపూర్ కాన్సుల్ జనరల్ ప్రతినిధి బృందంతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సింగపూర్ కాన్సల్ జనరల్ ఎడ్గర్ పాంగ్ మాట్లాడుతూ%ొ% తెలంగాణతో ఆర్థిక సంబంధాలు బలోపేతం చేసుకునేందుకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని, డిప్యూటీ సీఎం సహకారం, సందేశం కావాలంటూ పాంగ్ కోరారు.

గ్రీన్ ఎనర్జీ, రీజినల్ రింగ్ రోడ్డు, మూసి పునర్జీవనం, విద్య తమ ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలని ఈ రంగాల్లో సింగపూర్ సంస్థలతో కలిసి పని చేసే అంశంపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్త గ్రీన్ పవర్ పాలసీలో భాగంగా సోలార్, హైడ్రో, పంపుడ్ స్టోరేజీ విభాగాలపై దృష్టి పెట్టినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్టు సింగపూర్ ప్రతినిధి బృందానికి వివరించారు. ప్రతి పాఠశాలను 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నాము ఇది రాష్ట్ర ప్రభుత్వ డ్రీమ్ ప్రాజెక్టు అని వివరించారు.

తెలంగాణ రాష్ట్రం ఒక నగర రాజ్యం, అత్యధికంగా పట్టణాలున్నాయని పట్టణ అభివృద్ధి పైన రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టినట్టు తెలిపారు. సమావేశంలో సింగపూర్ పొలిటికల్ కాన్సుల్ వైష్ణవి వాసుదేవన్, సింగపూర్ హై కమిషన్ ప్రథమ ఆర్థిక సెక్రటరీ, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## కేవలం పది నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్...

శాఖపై జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి ఈ విషయాన్ని చెప్పారు. స్లాట్ బుకింగ్ విధానం ద్వారా రిజిస్ట్రేషన్ల కోసం ప్రజలు గంటల తరబడి నిరీక్షించకుండా త్వరితగతినే డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేసుకోవచ్చాన్నారు. ఇందు కోసం సాంకేతి పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునేలా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకీకరణకు సర్కార్ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), చాట్ బోట్స్ సేవలను వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరణ చేయాలని సమీక్షలో అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచనలు చేశారు.

## దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల దోషులకు ఉరి శిక్ష

అయితే ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో సవాల్ చేశారు నిందితులు. సుమారు 45 రోజుల పాటు సుదీర్ఘంగా విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. నేడు తీర్పును వెల్లడించింది. బాంబ్ బ్లాస్ట్‌లో వీరి కుట్ర ఉందని.. దోషులుగా తేల్చింది. ఈ ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెల్లడించింది.

ఉరిశిక్ష పడింది వీరికే..

ఈ కేసులో ఏ2 అసదుల్లా అక్తర్ ( యూపీ), ఏ3జియ ఉర్ రహమాన్ ( పాకిస్థాన్), ఏ4 మహమ్మద్ తహసీన్ అక్తర్ హాసన్ ( బీహార్ ), ఏ5 మహమ్మద్ యాసిన్ భత్కల్, ఏ6 అజాజ్ షేక్ సమర్ అర్మాన్ (మహారాష్ట్ర) ఉన్నారు. అయితే ప్రధాన దోషి అయిన రియాజ్ భత్కల్ అలియాస్ మహమ్మద్ రియాజ్ ఇంకా పరారీలోనే ఉన్నాడు.

## తెలంగాణ అతిథ్యానికి వన్నె తెచ్చేలా మిస్ వరల్డ్ పోటీలు..

వెల్కమ్ డిన్నర్ ఉంటుంది. వీటి ఏర్పాట్ల కోసం టూరిజం, జీహెచ్ఎంసీ, హెరిటేజ్, పోలీస్ ఆఫీసర్లతో ప్యాలెస్ లో క్షేత్రస్థాయిలో పర్యటించారు.

వెల్కమ్ డిన్నర్ లో తెలంగాణ టూరిజం బ్రాండ్ ఇమేజ్ అనుగుణంగా ఏర్పాట్లను చేయాలని స్మితా సభర్వాల్ అధికారులకు సూచించారు. 120 మంది మోడల్స్? తో పాటు సుమారు 400 మంది ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్లు, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు పాల్గొంటారు.

ఈవెంట్? ప్రారంభం నుంచి చివరి వరకు పర్యాటక ప్రత్యేకతలు చాటేలా కార్యక్రమాలు రూపొందించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్యాలెస్ లో ఫోటోషూట్ కోసం సీటింగ్ ఏర్పాట్లు, లైవ్ మ్యూజిక్ కాంటెస్ట్, సూఫీ మ్యూజిక్, కవ్వాలీ సంగీత ప్రదర్శన, తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా 20 నిమిషాలు పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా కార్యక్రమాన్ని రూపొందించాలని చెప్పారు.

సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం వెల్కం డిన్నర్ ఉంటుంది. నిజాం వంటకాలు, తెలంగాణ రుచులు మెన్యూలో ఉంటాయి. ఈ సమీక్షలో టూరిజం డైరెక్టర్ హనుమంతు, డైరెక్టర్ యూత్ సర్వీసెస్ డా.వాసం వెంకటేశ్వర్ రెడ్డి, శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ కిషన్ రావు, సెట్విన్ ఎండి వేణుగోపాల్, టూరిజం, పోలీస్, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

## ఆరోజు మాంసాహార షాపులు బంద్ !

హైదరాబాద్ : నగరంలో ఏప్రిల్ 10వ తేది నాడు అన్నీ మటన్, చికెన్ షాపులు మూసివేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. జైన మతంలో అత్యంత ముఖ్యమైన పండుగలలో ఒకటైన మహావీర్ జయంతిని పురస్కరించుకుని, బుధవారం, ఏప్రిల్ 10న నగరంలోని అన్ని నాన్ వెజ్ షాపులు మూసివేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రకటించింది.

ఆ రోజున చికెన్, మటన్, బీఫ్, చేపలు, ఇతర మాంసం ఉత్పత్తులను విక్రయించే అన్ని దుకాణాలను మూసివేయాలని కమిషనర్ రోనాల్డ్ రోజ్ హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు. జైన సమాజం మతపరమైన భావాలను, వారి "అహింస" సూత్రాన్ని గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు.

## కల్తీ కల్లు తాగి 58 మందికి అస్వస్థత

**కామారెడ్డి జిల్లాలో సంఘటన**

**తొలుత 15 మంది అస్వస్థత**

**తర్వాత పెరిగిన సంఖ్య**

**బాన్సువాడ, నిజామాబాద్ జిల్లాల్లో వైద్య సేవలు**

కామారెడ్డి, ఆంధ్రప్రభ : కామారెడ్డి జిల్లాలో కల్తీ కల్లు తీవ్ర కలకలం రేపింది. సోమవారం కల్తీ కల్లు తాగి తొలుత 15 మంది అస్వస్థతకు గురయ్యారు. నస్రుల్లా బాద్ మండలం అంకోల్, అంకోల్ తండా, దుర్కి, బీర్కూర్ దామరంచ గ్రామాల్లో కల్తీ కల్లు తాగిన బాధితులు అనారోగ్యానికి గురయ్యారు. కల్తీ కల్లు ప్రభావంతో మతిస్థిమితం కోల్పోయి వింతగా ప్రవర్తిస్తుండడంతో వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. బాన్సువాడ, నిజామాబాద్ జిల్లా ఆసుపత్రికి కల్లు బాధితులను తరలించారు. అక్కడ వైద్యులు చికిత్సను ప్రారంభించారు.

58కి చేరిన అస్వస్థతుల సంఖ్య

కల్తీ కల్లు బాధితులు ప్రస్తుతానికి 58కి చేరింది. బాధితుల్లో పలువురి పరిస్థితి సీరియస్ గా ఉందని వైద్యులు తెలిపారు. కల్తీ కల్లు ఘటనతో అలర్ట్ అయిన అధికార యంత్రాంగం ఆయా గ్రామాలకు వెళ్లి ఆరా తీశారు. ఎక్సైజ్ అధికారులు కల్లు దుకాణాల్లో శాంపిల్స్ సేకరించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. కల్లు దుకాణాల లైసెన్స్ లు రద్దు చేయాలని అధికారులను సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆదేశించారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిని కల్లు దుకాణాలను మూసివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# జర్పుల కృష్ణ నాయక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి...

## ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 8/ వైరా (అక్షరంన్యూస్)**

జూలూరుపాడు మండలం, వినోభానగర్ గ్రామంలో ఇటీవల 30-మార్చి 2025న అకాల మరణం చెందిన జర్పుల కృష్ణ (30 సం.) కుటుంబాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీ జర్పుల కృష్ణ తన పొలంలో మొక్కజొన్న సాగు చేసే క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన భారతీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఏజెంట్లుగా వ్యవహరిస్తున్న కొందరు వ్యక్తులు కంపనీ వారు ఉత్పత్తి చేసిన "భారతీ-85" (ఆడమగ-మొక్కజొన్న) రకం విత్తనాలను బలవంతంగా కొనుగోలు చేయించినారని జర్పుల కృష్ణ భార్య వాపోయారు. జర్పుల కృష్ణ తాను పండించిన మొక్కజొన్న పంట చేతికి వచ్చే సమయంలో ఒక మొక్కజొన్న కంకిని తిని తీవ్ర అస్వస్థతకు గురి అయి, ఒళ్ళు నొప్పులతో ఆసుపత్రికి వెళ్ళే సరికి చనిపోయినాడని అతని భార్య కన్నీళ్ళపర్యంతం అయింది. సదరు వ్యక్తులు జర్పుల కృష్ణ చనిపోగా అతని మృతదేహాన్ని పోస్ట్ మార్టం కూడా చేయనివ్వలేదని ఆమె ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . ఈ విధంగా ఒక గిరిజన అమాయక రైతు అన్యాయంగా చనిపోయినప్పటికీ ఇప్పటి వరకు ప్రభుత్వం వారు సదరు సీడ్ కంపెనీ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆమె ఆరోపించారు. అంతేకాకుండా, జర్పుల కృష్ణ కుటుంబ సభ్యులకు ఇప్పటివరకు కూడా ఎటువంటి నష్టపరిహారం కూడా ఇప్పించలేదని ఆమె మాకు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు. ఇదే విధంగా, రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ విత్తనాలు రైతుల చేత కొనుగోలు చేయించి అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. దీనిపై సమగ్ర విచారణ జరపించాలని డిమాండ్ చేస్తున్నారు.కావున, సదరు భారతీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యజమానులపై ఎస్సి, ఎస్టిఅట్రాసిటీ కేసు నమోదు చేసి, బాధిత జర్పుల కృష్ణ కుటుంబానికి తక్షణమే 25 లక్షల రూపాయల ఎక్స్.గ్రేషియాను ఇప్పించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని, రాష్ట్రంలో ఇలాంటివి పునరావృతం కాకుండా, ప్రభుత్వం తరపున ఒక కమిటీని వేసి, ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా ప్రభుత్వమే సదరు సీడ్స్ కంపెనీలపై తగిన చర్యలు తీసుకోగలరని, సీఎం రేవంత్ రెడ్డి ని, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ డిమాండ్ చేస్తున్నారు పరామర్శించిన వారిలో, ఎల్ హెచ్ పిఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు.ధర్మసోత్ దశరథ్ నాయక్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి. గుగులోత్ కుశాల్ నాయక్, జిల్లా నాయకులు గుగులోత్ నరేష్ నాయక్, భూక్య సామ్య నాయక్. అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ చాలీసా పడిపూజ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) ఏప్రిల్ 08:**

మండల కేంద్రంలో హనుమాన్ చాలీసా పడిపూజ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ మాలధారణ భక్తుల జై హనుమాన్..జై శ్రీరామ్ నినాదాలతో మండల కేంద్రం మార్మోగింది. మండల కేంద్రానికి చెందిన హనుమాన్ భక్తులు కోళ్ల సందీప్, కోళ్ల రాజు తమ స్వగృహం వద్ద నిర్వహించిన హనుమాన్ చాలీసా పడిపూజ కార్యక్రమానికి హనుమాన్ మాలధారణ భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. పడి పూజ అనంతరం కోళ్ల శ్రీనివాస్ గౌడ్- అండాలు దంపతుల ఆధ్వర్యంలో హనుమాన్ మాలధారులకు బిక (అన్నప్రసాదం) ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హనుమాన్ మాలధారులు కొన్నె సతీష్, కోళ్ల సాయికుమార్, దుబ్బాక హరీష్, సూర్యతేజ, సాహిత్ రాజ్, అడ్డూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మానసికంగా ఎదుగుతూ ఉన్నత శిఖరాలకు ఎదగాలి




## ప్రధానోపాధ్యాయురాలు, టి. రమ

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఏప్రిల్ 8/ అక్షరం న్యూస్ :**

జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, భద్రాచలం సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్టులో భాగంగా ట్విన్నింగ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా భద్రాచలం మండలంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల జగదీష్ కాలనీ భద్రాచలం పాఠశాలలోని విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ భద్రాచలమునకు తీసుకొని వెళ్లడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమ మరియు ఉపాధ్యాయ బృందం జగదీష్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్ ను, ఉపాధ్యాయ బృందానికి విద్యార్థులకు ఘన స్వాగతం పలికారు . అనంతరం విద్యార్థులు అందరూ ఆఫీస్ రూము, ఆఫీసు సిబ్బంది రూము, గ్రంథాలయము, డిజిటల్ తరగతి గదులు, సైన్స్ ల్యాబ్, మరియు కంప్యూటర్ ల్యాబ్ ను తిలకించారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం జగదీష్ కాలనీ పాఠశాల విద్యార్థులకు వారి పాఠశాలలో జరిగే కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు టి. రమ మాట్లాడుతూ ట్విన్నింగ్ స్కూల్ ప్రోగ్రాం చిన్న పాఠశాల విద్యార్థులకు ఉన్నత పాఠశాలలో వివిధ అంశాల పట్ల అవగాహన కలిగించడం, మౌలిక వసతుల ఏర్పాటును పరిశీలించడం అనేక అంశాలను విద్యార్థులు గమనించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఇందుకు ఉపాధ్యాయులందరూ అంకితభావంతో పని చేయాలని సూచించారు. విద్యార్థులు సమాజాన్ని గమనించినప్పుడు మానసికంగా ఎదగడం ద్వారా వారు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని వారి సాధనకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సహకరించాలని హితవు పలికారు. కార్యక్రమంలో జగదీష్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పలికిన ఘనస్వాగతానికి ముందుగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఉన్నత పాఠశాలలో జరుగుతున్నటువంటి బోధన మరియు బోధ నేతర అంశాలను విద్యార్థులు గమనించడం ద్వారా వారి జీవితంలో అనుకున్న లక్ష్యాలు సాధించే విధంగా ఎదగాలని కోరినారు. ఈ ప్రోగ్రాం జగదీష్ కాలనీ పాఠశాల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చక్కటి ప్రతిభ కన పరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు రమ గారి చేతుల మీదుగా బహుమతులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల మరియు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల నృత్యాలు విద్యార్థులని ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ భద్రాచలం ఉపాధ్యాయ బృందం, జగదీష్ కాలనీ పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు ఇరు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ జడ్పీహెచ్ఎస్ ను తనిఖీ..








**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 8/ వైరా (అక్షరంన్యూస్)**

ఏన్కూర్ జడ్పీహెచ్ఎస్ ను జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ సిహెచ్.రామకృష్ణ సందర్శించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు .ఈసందర్భంగాప్లానింగ్ కోఆర్డినేటర్ పిఎంసి పాఠశాలగా ఎంపిక కాబడిన జడ్పీఎస్ ఏన్కూర్ పరిశీలించారు. అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ఇటీవల చేయబడిన పాఠశాల మెయిన్ గేట్, పాఠశాల టాయిలెట్స్, కిటికీలు, డ్రైనేజీ వ్యవస్థ లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. వీరి వెంట అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జి వెంకటలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు నరసింహారావు లు ఉన్నారు.


# ఎర్ర శ్రీకాంత్ కు నివాళులు అర్పించిన భద్రాద్రి కొత్తగూడెం సిపిఐఎం బృందం.

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 8 /అక్షరం న్యూస్ :**

మధురైలో జరుగుతున్న అఖిలభారత మహాసభలో ప్రతినిధిగా పాల్గొంటూ గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందిన సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ మృతదేహాన్ని భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ ఎం బృందం సందర్శించి నివాళులర్పించారు. మంగళవారం ఖమ్మం ఆ పార్టీ కార్యాలయంలో ఉన్న సిపిఐ పార్థివదేహంపై సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కార్మిక రంగాలలో సుదీర్ఘ కాలం పని చేసిన ఎర్ర శ్రీకాంత్ పార్టీ పట్టణ స్థాయి నుండి రాష్ట్ర కమిటీ స్థాయి వరకు ఎదిగారని అన్నారు. ఉపక కార్మిక నేతగా కార్మిక సమస్యలపై పనిచేస్తూనే పట్టణ మధ్యతరగతి ప్రజల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు ఎర్ర శ్రీకాంత్ నిర్వహించారని గుర్తు చేశారు. ఉమ్మడి కమ్మ జిల్లాలో జరిగిన అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించిన ఎర్ర శ్రీకాంత్, మధురైలో జరుగుతున్న అఖిలభారత మహాసభలలో ప్రతినిధిగా పాల్గొంటూ అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందటం దురదృష్టకరమని అన్నారు. అఖిల భారత మహాసభ సైతం ఎర్ర శ్రీకాంత్ మృతికి సంతాపం తెలియజేసిందని మహాసభలో తీసుకున్న నిర్ణయాలను ముందుకు తీసుకెళ్తూ మతోన్మాద బిజెపి పై రాజీలేని పోరాటాలు నిర్వహించడమే ఎర్ర శ్రీకాంత్ కి మనం ఇచ్చే నిజమైన నివాళి అని వారు స్పష్టం చేశారు నివాళులు అర్పించిన వారిలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు బోల్లి వెంకటరాజు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు



# ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని కలిసిన బంజారా నాయకులు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్)**

ఖమ్మం:జిల్లా కేంద్రం ఖమ్మంలో ఉన్న బంజారా భవన్ లో హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ.. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డిని వారి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆలిండియా బంజారా సేవా సంఘం(ఏఐబీ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ధరావత్ రామ్మూర్తి నాయక్, రాష్ట్ర నాయకులు జర్పుల భీముడు నాయక్, బానోత్ చంద్రం నాయక్, బానోత్ తారబాయ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర అశోక్ నాయక్, ధరవత్ బాబు నాయక్, పాలేరు అధ్యక్షులు తేజావత్ పంతులు నాయక్, బానోత్ పాప నాయక్, గుగులోత్ శ్యామ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన కమ్యూనిస్టును కోల్పోయాం..

**-శ్రీకాంత్ కు కూనంనేని నివాళి..**

**యర్రా శ్రీకాంత్ మృతితో నిబద్ధత కలిగిన కమ్యూనిస్టును కోల్పోయామని సిపిఐ..**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్)**



రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. ప్రజల పక్షాన పనిచేసే వ్యక్తులు అకాల మరణానికి గురైతే పేద, బడుగు, బలహీన వర్గాలకు, కార్మిక వర్గానికి తీరని నష్టమని ఆయన తెలిపారు. ఆదివారం గుండెపోటుతో మృతిచెందిన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మృతదేహాన్ని మంగళవారం కూనంనేని సాంబశివరావు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. యర్రా శ్రీకాంత్ సతీమణి, ఐద్వా నాయకురాలు యర్రా సుకన్యను కూనంనేని ఓదార్చారు. శ్రీకాంత్ కుమారులను, ఇతర కుటుంబ సభ్యులను కూడా ఓదార్చారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ యర్రా శ్రీకాంత్ కుటుంబం కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితమై పని చేసిందన్నారు. అనేక దశాబ్దాలుగా కార్మికుల, పేద ప్రజల సంక్షేమం, హక్కుల కోసం పోరాడారని ఆయన తెలిపారు. శ్రీకాంత్ ఆకస్మిక మృతి వామపక్ష లౌకిక -శక్తులకు తీరని నష్టమన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మహిళా సమాఖ్య నాయకురాలు తాటి నిర్మల, ఐజెయు జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, సిపిఐ నగర నాయకులు నూనె శశిధర్, జ్వాలా నర్సింహారావు, ఎన్.శంకర్రావు, రవీంధర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# సిటీ స్టైల్ జిమ్ లో జరిగే జిల్లా పవర్ లిఫ్టింగ్ ఎంపికలను విజయవంతం చేయండి

## జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి.

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 8/ అక్షరం న్యూస్ :

హైదరాబాద్ రామంతపూర్ లో ఏప్రిల్ 18,19 తేదీలలో జరిగే క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ మరియు మే నెలలో 3,4 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి ఎక్విప్పడ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాస్థాయి ఎంపిక పవర్ లిఫ్టింగ్ పోటీలను భద్రాచలం సిటీస్టైల్ జిమ్, అంబేద్కర్ సెంటర్ నందు రేపు నిర్వహించడం జరుగుతుంది.కావున భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులందరూ కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ పోటీలు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్,పురుషులు, మరియు మహిళలకు, అన్ని కేటగిరీలలో పోటీలు నిర్వహించబడును.ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారుడు వయస్సు ధ్రువీకరణ కొరకు , ఒరిజినల్ ఆధార్ కార్డును తీసుకొని రావలెను. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కలదు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ మరియు ఎడారి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.



# మహిళలకు ఆహార భద్రత పై శిక్షణ నిర్వహించాలి

**ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి**
**ప్రజల ఆరోగ్యం కాపాడటానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**
**జిల్లాస్థాయి సలహా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 08 (అక్షరం న్యూస్)**

జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఆహార భద్రత మరియు ఆరోగ్యకరమైన ఆహారాలపై జిల్లా స్థాయి సలహా కమిటీ (డిఎల్ఏసి) కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ. జిల్లాలోని ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లకు నాణ్యమైన ఆహారం ప్రజలకు అందించడానికి అవసరమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. హొటల్లు, రెస్టారెంట్లు, వీధి వ్యాపారులు వాడిన నూనెను బయో డీజిల్ సంస్థలకు అమ్మకం చేపట్టే విధంగా జిల్లా ఇండస్ట్రీ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల శ్రేయస్సు కోసం వ్యాపారస్తులు ఆహార భద్రతా ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ తెలిపారు. మార్కెట్లో నాణ్యమైన మరియు పరిశుభ్రమైన ఆహారం లభ్యత కొరకు నిరంతరం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. అనారోగ్యకరమైన మరియు గడువు ముగిసిన ఆహార ఉత్పత్తులను, ముఖ్యంగా పిల్లలను లక్ష్యంగా చేసుకుని వాటి అమ్మకాలను పర్యవేక్షించడం మరియు వాటిని నివారించడానికి నిరంతర సోదాలు చేపట్టాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మార్కెట్లలో బేకరీ వస్తువులు, పాలు, వంటనూనె, చికెన్, మాంసం నిల్వలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, చాట్ బండి, పౌల్ట్రీ మరియు ఇతర రోజువారీ వినియోగ వస్తువులు నాణ్యతను పర్యవేక్షిస్తూ, నాణ్యమైన వాటిని విక్రయించేలా వ్యాపారస్తులకు శిక్షణ తరగతులు అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. వైద్యశాఖ అధికారులు జిల్లాలో ఫుడ్ పాయిజన్ కేసులు ఎన్ని నమోదవుతున్నాయి, అవి కలుషిత నీటి వలన, సరిగా ఉడికించకపోవడం వలన లేదా పాడైపోయిన ఆహార పదార్థాలు ఉపయోగించటం వలన జరిగినదో నిర్ధారించాలన్నారు. ఎఫ్ఓఎస్ టిఏసి కి సంబంధించి, ఆహార భద్రత మరియు ధ్రువీకరణ వ్యవస్థ కింద ఆహార వ్యాపారాలకు క్రమబద్ధమైన శిక్షణ నిర్వహించాలన్నారు. ఆహారం వ్యాపారాలలో వచ్చిన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించాలన్నారు. మహిళ సమాఖ్య సభ్యులకు ఆహార భద్రతపై శిక్షణా తరగతులు నిర్వహించడం ద్వారా తనిఖీలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాల్లో వైద్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆహార పదార్థాల నిల్వ చేయు ప్రదేశాలు, వంటగది తనిఖీ చేసి ఏమైనా సమస్యలుంటే నివేదికలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో ఆహారం నిల్వలు చేయుచోట ఎలుకలు పురుగులు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. 100 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాల పై ప్రత్యేక దృష్టి సారించాలని రానున్న పది రోజుల్లో జిల్లాలోని అన్ని పాఠశాలలు వసతి గృహాల్లో పర్యటించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన అన్నారు. విద్యాశాఖ అధికారులు పాఠశాలల్లో విద్యార్థులకు ఆహార భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాల మరియు వసతి గృహ ఆవరణలో మునగ మరియు ఔషధ మొక్కలను అధికంగా నాటాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో లభ్యం అయ్యే ఇప్పపువ్వు కాజు, బాదం కంటే ఎక్కువ పోషక విలువలు ఉన్నాయని వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆహార పదార్థాలు నిల్వ చేయడానికి గాను అవసరమైన సోలార్ డ్రైవర్లు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలని, దాని ద్వారా ఆహారం వృధా కాకుండా ఉండాలని దానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో అవసరానికి సరిపడ వరి సాగు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. పౌరసరఫరాల అధికారులు జిల్లాలోని దుకాణాలలో పరిశుభ్రత పాటించాలన్నారు. అదేవిధంగా రేషన్ కార్డు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు మరియు గర్భిణీలకు మంచి పోషక ఆహారం అందించాలని అన్నారు. వేసవిలో ఐస్ వినియోగం అధికంగా ఉంటుందని, ఆ యొక్క ఐస్ ఎక్కడి నుంచి వస్తుంది, ఐస్ తయారీకి ఉపయోగించే నీరు వారు పాటిస్తున్న నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేయాలన్నారు. ఏప్రిల్ మరియు మే నెలలో ఆహార వ్యాపారులను కేటగిరి వారీగా ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే ఆహార పదార్థాల వినియోగం, ఆహార పదార్థాల తయారీలో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మంచిగా నాణ్యత ప్రమాణాలు పాటించే వ్యాపారస్తులకు ధ్రువీకరణ పత్రాలు అందించాలని, నాణ్యత ప్రమాణాలు పాటించిన వారికి జరిమానా మరియు వ్యాపారాలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పరిశ్రమల శాఖ అధికారి పృథ్వి, కన్స్యూమర్ ఆర్గనైజేషన్ మెంబర్లు శ్యాం కుమార్, సంపత్ కుమార్, ఆహార వ్యాపారస్తులు కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్షం ' సమన్వయంతో నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 08 (అక్షరం న్యూస్)**

జిల్లాలో పోషణ పక్షం ( పోషణ పక్వాడ ) కార్యక్రమాన్ని అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణలో భాగంగా పోషణ పక్షాన్ని ఈ నెల 8 నుంచి 22 వరకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణ లక్ష్యం ప్రధానంగా బలహీనంగా, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నపిల్లలు మరియు కౌమారదశలో ఉన్న బాలికలను గుర్తించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల సమన్వయం అవసరమని చెప్పారు. పోషణ లోపం నివారణలో భాగంగా ఏ గ్రామంలోనూ పోషక లోపం ఉండకుండా చేయాలనే ప్రధాన భావంతో విజయవంతం చేసి పరిపూర్ణ ఆరోగ్యవంతం తయారు చేయాలని చెప్పారు. వైద్యశాఖ అధికారులు జిల్లాలో పోషక లోపం ఉన్న గర్భిణీల వివరాలను ఐసిడిఎస్ వారికి అందించాలని వారు వారికి సరైన పోషక ఆహారం అందించాలని ఆదేశించారు. ఈ విధంగా ఐసిడిఎస్ వారు పోషకాహార లోపం మరియు ఎత్తు తక్కువగా ఉన్న పిల్లల వివరాలను వైద్య శాఖ అధికారులకు అందించాలని వారు వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.0ఈ పోషకాహార మేళాలో భాగంగా, వివిధ రకాల పోషకాహార వంటకాల ప్రదర్శనను ఏర్పాటు చేయాలన్నారు. ఈ వంటకాలు గర్భిణీలు, బాలింతలు మరియు ప్రీస్కూల్ పిల్లల ఆరోగ్యానికి ఉపయోగపడేలా రూపొందించాలని తెలిపారు. ఈ మేళాలో పోషకాహార నిపుణులు పాల్గొని ప్రజలకు పోషకాహారంపై సలహాలు అందించాలన్నారు. పోషకాహార మేళాలో, వివిధ రకాల పోషకాహార ఉత్పత్తులను విక్రయించాలని, ఈ ఉత్పత్తులు గర్భిణీలు, బాలింతలు మరియు ప్రీస్కూల్ పిల్లల ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి తెలిపారు . ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, నగరంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్, బస్తీ దవాఖానాలలో హిమోగ్లోబిన్ పరీక్షా వైద్య శిబిరాన్ని నిర్వహించాలన్నారు. 12 సంవత్సరాల బాలికల నుంచి 55 సంవత్సరాల మహిళల అనారోగ్య సమస్యలను గుర్తించి, వారికి అవసరమైన మందులు పంపిణీ చేయాలన్నారు. అనంతరం పోషణ పక్షం వాల్ పోస్టర్ ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళ సంక్షేమ అధికారి లేనినా, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య భవన నిర్మాణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూలు ఏప్రిల్ 8 (అక్షరం న్యూస్)**

మంగళవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని సర్వేనెంబర్ 29 లో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఐదు కోట్ల నిధులతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలను అత్యున్నత స్థాయిలో ఉంచేందుకు చేపడుతున్న అనేక కార్యక్రమాల్లో, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధి సాధికారత సాధించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందనీ, అందుకు అనుగుణంగా, జిల్లా కేంద్రంలో మహిళల కొరకు మహిళా సమాఖ్య భవనం నిర్మించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని సర్వేనెంబర్ 29 లో, 786 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, 13 గదులతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనం, మహిళల శిక్షణ కార్యక్రమాలు, సమావేశాలు, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలు, కార్యాలయ వినియోగం, సామూహిక చర్చలకు ఉపయోగపడే విధంగా రూపకల్పన చేసినట్లు, మహిళ సమాఖ్య భవనం నిర్మాణం పూర్తి కావడంతో, గ్రామీణ మహిళలకు మరింతగా శిక్షణ అవకాశాలు, సామూహిక కార్యాచరణలకు వేదికలు, పాలకవర్గాల సమావేశాలు నిర్వహించుకునే అవకాశాలు లభించనున్నాయని, మహిళల అభివృద్ధికి ఇది పెద్ద మద్దతుగా మారుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ తాహాసిల్దార్ తబిత రాణి, పంచాయతీరాజ్ ఏఈ శివకృష్ణ తదితరులు ఉన్నారు.



# యువకుల మధ్య ఘర్షణ జిమ్ ట్రైనర్ మృతి

**ప్రధాన నిందితుడు అరెస్ట్.. పరారీలో ఇద్దరు**

మేడిపల్లి, ఏప్రిల్ 8 : ఇద్దరు యువకుల మధ్య జరిగిన ఘర్షణలో జిమ్ ట్రైనర్, యువకుడు తీవ్రంగా గాయపడి మృతిచెందిన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ౌ% బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో సాయికిషోర్ అనే వ్యక్తి జిమ్ ట్రైనర్ గా నిర్వహిస్తున్నాడు. సోమవారం రాత్రి 8గంటల సమయంలో చంటి అనే పాత స్నేహితుడితో పాటు మరో ఇద్దరు వ్యక్తులు జిమ్ వద్దకు వచ్చి జిమ్ లో ఉపయోగించే డంబెల్స్ తో విచక్షణారహితంగా దాడి చేశారు. అ దాడిలో తీవ్రంగా గాయపడిన సాయికిషోర్ ను బోడుప్పల్ లేని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ సాయికిశోర్ ఇవాళ ఉదయం మృతిచెందాడు. మృతుడి సోదరుడు కిరణ్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మేడిపల్లి పోలీసులు ఘర్షణకు గల కారణాలపై దర్యాప్తును ముమ్మరం చేశారు. దాడి చేసిన నిందితుడు చంటిని అదుపులోకి తీసుకోగా, మరో ఇద్దరి కోసం పోలీసులు గాలిస్తున్నారు.



## ధనవంతులు తినే బియ్యమే పేదవాళ్లు తినాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆహార భద్రత కార్డుదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**





**జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 8 (అక్షరం న్యూస్)**

ధనవంతులు తినే బియ్యమే పేదవాళ్ళు తినాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా ఆహార భద్రత కార్డు దారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మంగళవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కారల్ మార్క్స్ కాలనీలో లంబాడా సామాజిక వర్గానికి చెందిన భానోతు మౌనిక కిషన్ నాయక్ ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యం భోజనాన్ని వారి కుటుంబ సభ్యులు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు భోజనం చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ అద్దె ఇంట్లో నివసిస్తూ ఆటో, కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఉగాదిన ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీతో ఇలాంటి పేదవారికి ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. సన్నబియ్యంతో భోజనం సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. పేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ఆహార భద్రతా కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. సన్నబియ్యం పంపిణీతో పేదవారి కళ్ళలో ఆనందాన్ని స్వయంగా చూశానని ఎమ్మెల్యే అన్నారు. సన్నబియ్యం లబ్దిదారుని కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, సంతృప్తి ఇచ్చిందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. భోజన అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మౌనిక. కిషన్ కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం కిషన్ కుటుంబ సభ్యుల యోగక్షేమాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వ హిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని చౌక ధరల దుకాణాలకు సన్నబియ్యం స్టాకు చేరినట్లు తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలి!

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




**జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 8 (అక్షరం న్యూస్)**

యాసంగి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, సహకార, వ్యవసాయ, డిఆర్డీఏ, తూనికలు కొలతలు, కార్మిక శాఖల అధికారులతో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఏసిఎస్, ఐకెపికి కేటాయించిన అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించాలని సూచించారు.ఏ గ్రేడ్ రకానికి 2320, బి గ్రేడ్ రకానికి 2300 మద్దతు ధర ప్రకటించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 50 శాతం కొనుగోలు కేంద్రాలుమహిళా సమాఖ్యలకుకేటాయించాలని తెలిపారు. ఎంపిక చేసిన గ్రామ సమాఖ్యలకు ధాన్యం కొనుగోలుపై అవగాహన కల్పనకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయాల్లో పాటించాల్సిన నియమ, నిబంధనల యొక్క బ్యానర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతులకు నగదు చెల్లింపు కొరకు కొనుగోలు వివరాలు ఎప్పటి కపుడు ట్యాబ్‌లలో నమోదులు చేయాలని కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో నీడ కొరకు షామియానా, తాగునీరు, ప్యాడి క్లీనర్, మాయిశ్చర్స్, తూకపు యంత్రాలు, టార్పాలిన్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ శాఖ అధికారిని ఆదేశించారు. సన్నరకం, దొడ్డు రకం విడి విడిగా కొనుగోలు చేయాలని, గుర్తించడానికి వీలుగా మార్కింగ్ చేయాలని సూచించారు. సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లింపు ఉంటుందని తెలిపారు. అన్ని కేంద్రాల వివరాలు యాప్ లో రిజిస్టర్ చేయాలన్నారు. ధాన్యం వచ్చిన సెంటర్లలో ఏఈఓలచే టోకెన్ తీసుకొని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు వచ్చినా తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాములు, డిఆర్డీఓ నరేష్, వ్యవసాయ అధికారి వీరు నాయక్, జిల్లా సహకార అధికారి వాలియా నాయక్, మార్కెటింగ్ ఎడి కనక శేఖర్, తూనికలు కొలతలు శాఖ అధికారి శ్రీలత, సహాయ కార్మిక శాఖ అధికారి వినోదా తదితరులు పాల్గొన్నారు.



## కరోనా కష్టకాలం నుండి ఉచిత బియ్యం అందజేస్తున్న మోడీ చిత్రపటాన్ని రేషన్ షాపు ముందు ఉంచాలని బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి డిమాండ్...!



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

బిజెపి రామగుండం నియోజకవర్గ ఇంచార్జీ శ్రీమతి కందుల సంధ్యారాణి , అంతర్గాం మండల బిజెపి అధ్యక్షులు బోకుంటి సుభాష్ ఆద్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న రేషన్ షాప్ దుకాణాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేదల సంక్షేమం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని అన్నారు. ముఖ్యంగా ప్రధాన్ మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఉచితంగా సన్న బియ్యం అందించబడుతోందని, ఇది సామాజిక సమానత్వానికి ప్రధాన ఉదాహరణ అని పేర్కొన్నారు.దీని ఫలితంగా ప్రతీ పెదవానికి ఆహార భద్రత లభించిందన్నారు...పథకం ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి పేద కుటుంబానికి ఈ సమాచారం సులభంగా అందాలంటే, ప్రధానమంత్రి మోదీ గారి చిత్రపటాన్ని ప్రతి రేషన్ షాపు వద్ద ఏర్పాటు చేయాలని డీలర్లను ఆమె డిమాండ్ చేశారు.కరోనా కష్టకాలం నుండి ఉచిత బియ్యం అందజేస్తున్న మోడీ గారి చిత్రపటాన్ని రేషన్ షాపు ముందు ఉంచాలని, కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత 5కిలోల బియ్యానికి ఒక్క కిలో బియ్యాన్ని కలిపి ఒక్కొక్కరికి 6 కిలోల బియ్యాన్ని అందజేస్తూ... మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే ఉచిత సన్న బియ్యం అందజేస్తుందని ఇక్కడి కాంగ్రెస్ నాయకులు ప్రచారం చెయ్యడం విడ్డూరంగా ఉందన్నారు.అలాగే, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయిలో బిజెపి కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలని, వారికి వివరణాత్మకంగా తెలియజేయాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలసాని సత్యం గౌడ్,మాడ అనిల్ రెడ్డి, గుడి శంకర్ రెడ్డి, బాధవత్ అనిల్ నాయక్, మాడ ప్రభాకర్ రెడ్డి,మట్ట విష్ణు రెడ్డి, ఆవుల విజయ్ పాల్, పసుల రాజశేఖర్ రెడ్డి, అలకుంట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త విభజనకు ప్రజలందరూ సహకరించాలి. కమీషనర్ టీ. మల్లికార్జున్



**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 08(అక్షరం న్యూస్ )**

చెత్త విభజనకు ప్రజలందరూ సహకరించాలని మున్సిపల్ కమీషనర్ టీ. మల్లికార్జున్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని 1, 3 వ వార్డులో చెత్త విభజన పై అవగాహన సదస్సు కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ టీ.మల్లికార్జున్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ కూడా తడి చెత్త,పొడి చెత్త మరియు హానికరమైన చెత్తగా వేరుచేసి పురపాలక సంఘ వాహనానికి అందించాలని, ప్రస్తుతం 40 శాతం ఇంటి యజమానులు చెత్తను వేరు చేసి ఇస్తున్నారని, 100 శాతం కావాలంటే పట్టణ ప్రజలందరూ చెత్త విభజనకు సహకరించి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని,బహిరంగంగా చెత్త వేస్తే సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2016, తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్ , వార్డ్ ఆఫీసర్లు వెంకటేష్, సాంబరాజు, సత్తార్, వెంకటేష్, బసిల్ ఫౌండేషన్ సూపర్వైజర్ నవీన్,వార్డ్ ఆర్పీలు, జవాన్ ప్రభాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న అసత్యపు ఆరోపణలు మానుకోవాలి..

### బిఆర్ఎస్, బిజెపిలకు తగిన గుణపాఠం చెపుతాం..

### కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ /8 వైరా (అక్షరంన్యూస్)**



కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమం పథకాలు, ఓర్వలేక సోషల్ మీడియాలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు అసత్యపు ఆరోపణలు మానుకోవాలని, లేకుంటే ప్రజలు బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు తగిన గుణపాఠం చెప్తారని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కనులకు కనిపించడం లేదా అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. సోషల్ మీడియాలో బిఆర్ఎస్, బిజెపి చేస్తున్న విమర్శలకు మంగళవారం రోజున ఆయన స్పందించి మాట్లాడుతూ... గత పాలకులు ఎనిమిది లక్షల కోట్ల అప్పు చేసిన రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మూడు కోట్ల పదిలక్షల మందికి సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుంది నిజం కదా. సుమారు 82శాతం మందికి లబ్ది జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పేద కుటుంబాలకు ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంటు, సుమారు 150 కోట్ల మహిళలు ఉచిత బస్సులో ప్రయాణం చేస్తున్నారని, రైతులకు 500 రూపాయల బోనస్, రైతు రుణమాఫీ రైతుబంధు జరిగింది. యువకులకు 57వేల ఉద్యోగాలు ఒక సంవత్సరంలో యువతకు అందించారని, పది లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి, పేద ప్రజలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసి, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ పథకం అమలు అవుతుందని ప్రతిపక్షాలకు ఈ పథకాలు కనిపించడం లేదా.. నూటికి నూరు శాతం ఏ ప్రభుత్వం కూడా అమలు చేయని పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు సమిష్టిగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్న బిఆర్ఎస్, బిజెపిలకు తగిన గుణపాఠం చెపుతామని కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

# సంస్కరణలు లేని వక్ఫ్ బోర్డు ముస్లింలలో పెరుగుతున్న పేదరికం

**సుల్తానాబాద్, అక్షరం ప్రతినిధి. ఏప్రిల్ 8. (మహమ్మద్ యూసుఫ్ అలీ )**




వక్ఫ్ ఆస్తులు అనేవి ప్రధానంగా ముస్లింల అభివృద్ధి, శిక్షణ, వైద్యం, నిరుపేదల సంక్షేమం వంటి అవసరాల కోసం ఉద్దేశించబడ్డవి. ఇవి ఒకప్పుడు సమాజానికి వెలకట్టలేని సహాయంగా నిలిచినప్పటికీ, ఈ రోజుల్లో వాస్తవ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. వక్ఫ్ బోర్డు లో సంస్కరణలు చేపట్టకపోవడం వల్ల వక్ఫ్ ఆస్తులు, అసలు ఉద్దేశం నుంచి దారి తప్పి కేవలం కొందరికి మాత్రమే పరిమిత మైన ఆస్తులు గా మిగిలి పోయాయి. వక్ఫ్ ఆస్తులు దేశవ్యాప్తంగా లక్షల ఎకరాల్లో విస్తరించి ఉన్నా, వాటి ఆదాయం నేరుగా ప్రజల అభివృద్ధికి చేరడం లేధు. అలాంటి విధానం కోసం కూడ ఎవరు ప్రయత్నం చేయలేదు. పైగా నాయకులు గా చలామణి అయ్యే కొందరు స్వంత లాభాల కోసం వక్ఫ్ ఆస్తులను ఉపయోగించుకున్నారే గాని కమ్యూనిటీ పరంగా ఎలాంటి పనులు చేయలేధు. దేశం లో ప్రతి మూల వక్ఫ్ ఆస్తులున్నాయి. అక్కడ పెద ముస్లింలు కూడ ఉన్నారు.కానీ వారెవరికి ఈ వక్ఫ్ ఆస్తుల గురించి వివరించలేక పోవడం,వాటిని ఆధారంగా చేసుకుని పెద ముస్లింలు ఎలా తమ జీవితాలను సరిదిద్దుకోవాలో ఎవరు భోదించలేధు. వక్ఫ్ ఆస్తులను,వాటి పై వచ్చే ఆదాయాన్ని పేద విద్యార్థులకు స్కాలర్షిప్స్, వృద్ధులకు పింఛన్లు, అనాథలకు ఆశ్రయాలు, ఆరోగ్యసేవలు అందించేందుకు వినియోగించాల్సింది. కానీ వక్ఫ్ బోర్డు వ్యవస్థలో పారదర్శకత లోపించడం, నిబంధనలు పాటించకపోవడం, అవినీతి కారణాలతో ఇవి సాధ్యం కావడం లేదు. ఒక గ్రామం లో ఉన్న వక్ఫ్ ఆస్తులను ఆ ఊరి మస్జిద్ గోడల పై అతికించాలి. గ్రామం లోని ప్రతి ముస్లిం కు వక్ఫ్ ఆస్తుల అవగాహన ఉండాల్సింది కానీ అలా జరగలేధు. వక్ఫ్ ఆస్తులను సరైన దారిలో ఉపయోగించక పోవడం తో ముస్లింలలో పేదరికం పెరుగుతూ పోతుంది. సచ్చర్' కమిటీ నివేదిక, ఇతర సంస్థల సర్వే లు ముస్లింల జీవన విధానం దిగ జారిపోతుందని తమ నివేదిక లో పేర్కొన్నా, ప్రభుత్వాలను దొషులుగా చూపిస్తూ రాజకీయం చేశారే గాని, కమ్యూనిటీ కు ఉన్న వక్ఫ్ ఆస్తులను ఉపయోగించి ఎలా ఈ సమాజాన్ని అభివృద్ధి చేయాలని ఎవరు ముందడుగు వేయలేక పోయారు. గ్రామ స్థాయి నుంచి పట్టణాల వరకు ఐక్యత లేని, విధానం స్పష్టంగా కనబడుతుంది. కొందరు ఖాందాని' పట్టు కోసం పాకు లాడుతుంటే మరికొందరు ఫిరా?' ల్లో విభజించబడి ఉన్నారనేది కాదనలేని నిజం. ముస్లింలు అంటే పొడుగాటి శేర్వాణి లు తొడుక్కుని నాయకులకు జీ' హుజూర్ జనాబ్ అంటూ వంగి వంగి సలాం లు చేసే వారినే పాలసీ మేకర్స్ గా నియమించుకోవడం తో , వక్ఫ్ బోర్డు లో పదవులను పట్టుకుని ముసలి ఛాందసత్వం రాజ్యామెలడం జగమెరిగిన సత్యం. ఈ కారణంగానే వక్ఫ్ లో సంస్కరణలు లేవు, ఎక్కడి ఆస్తులు అక్కడే. ఎవరికి తోచింది , అనువుగా ఉన్నది వారు ఖబ్జా చేసుకోవడమే.! ఇలా సాగిన ఈ వక్ఫ్ ఆస్తుల ప్రయాణం, కేంద్ర ప్రబుత్వ బిల్లు తో ఒక్క సారి గా ఉలిక్కిపడి గగ్గోలు పెడుతున్నారు.చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏంటి లాభం. ప్రభుత్వ విధానం సంస్కరణ దిశ లో ఉందని, సమాజ అభివృద్ధి కు ఈ సంస్కరణ అవసరమని ప్రబుత్వం చెబుతుంది. ఇదే సంస్కరణలు ముస్లిం సమాజ పెద్దలు ముందుగా అమలు చేస్తే ప్రభుత్వ ప్రమేయం ఉండేది కాదు కదా ! ఇదంతా ముస్లిం సమాజ పెద్దల స్వయం కృతాపరాధం. సమాజంలో అన్ని వర్గాలు ముందుకు వెళు న్నప్పటికీ, లక్షలాధి ఎకరాల వక్ఫ్ ఆస్తులు ఉన్నప్పటికి, పేద ముస్లిం లకు సహాయం అందకపోవడం,తద్వారా ముస్లింలలో పేదరిక స్థాయి అధికంగా పెరిగి, విద్యలో వెనుకబడటం, ఆరోగ్య పరంగా అభివృద్ధి కొరత, జీవన ప్రమాణాలు తక్కువగా ఉండడం వంటి సమస్యల తో జీవన స్థాయి బాగా దిగజారిపోయి యాచకులు గా మారి రోడ్ల పై అడుక్కునే స్తానానికి పడి పోయారు. ఇవన్నీ చూస్తూ కూడ ఈ మిడి మిడీ గ్యాణపు ముల్లా లకు లకు వక్ఫ్ ఆస్తుల తో జీవన విధానం మార్చాలనే ద్యాస లేధు. రాబోయే తరాలకు వీరు చేసిన ద్రోహం క్షమించరానిది.

ఈ సమస్యకు పరిష్కారం కావాలంటే, ముందుగా వక్ఫ్ బోర్డు లో పారదర్శకత పెరగాలి, ఆధునిక మేనేజ్మెంట్ విధానాలు అమలులోకి రావాలి. వక్ఫ్ ఆస్తుల నిర్వహణకు సంబంధించిన అన్ని వివరాలు పబ్లిక్ డొమైన్లో ఉంచితే, అవినీతి తగ్గించి ప్రజలకు న్యాయం చేయవచ్చు. అదే సమయంలో ప్రభుత్వ మద్దతుతో కూడిన స్వతంత్ర పరిశీలన సంస్థ ఏర్పాటు చేసి వక్ఫ్ ఆస్తుల వినియోగాన్ని పర్యవేక్షించాలి. ముసలి ఛాందస వాద పెద్దరికాన్ని కూకటి వేళ్ళ తో పెకలించి, విద్యావంతులైన అభ్యుదయ వాద యువతకు అవకాశం కల్పించాలి. మొత్తానికి, వక్ఫ్ ఆస్తులు పేదలకు సహాయపడే గుణాన్ని తిరిగి పొందాలంటే, బోర్డు సంస్కరణలు తప్పనిసరి. అప్పుడే ముస్లిం సమాజంలో ఉన్న పేదరికాన్ని తగ్గించడంలో వక్ఫ్ ఆస్తులు నిజమైన పాత్ర పోషించగలవు.

# తల్లాడలో పడకేసిన పారిశుధ్యం...

## కార్యాలయానికే అధికారులు పరిమితం..

### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ఏప్రిల్ 8 తల్లాడ (అక్షరంన్యూస్)**



తల్లాడ లో పారిశుద్ధం పడకేసింది. ఏ వార్డులోకి వెళ్లిన మురికి నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయి. అసలే అకాల వర్షాలు రావడంతో సీజన్ వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నప్పటికీ అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వివరిస్తున్నారు. మురికి నీరు కుల్లిపోయిన వ్యర్థాలతో దుర్గంధం వెదజల్లుతుంది. ఇంత జరుగుతున్నప్పటికీ సంబంధించిన అధికారులు చూసి చూడంగా వ్యవహరిస్తున్నారు. వేలకు వేలు జీతాలు తీసుకుంటూ కార్యాలకు పరిమితం అవుతున్నారు. తప్ప గ్రామాల్లోకి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించాల్సిన పాపాన పోలేదు. కార్యాలయాల్లో ఉంటూ తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తున్నారు. దీంతో మండల అధికారులపై ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మండల అధికారులు ఎవరు కూడా ఈ సమస్యలపై దృష్టి పెట్టిన సందర్భాలు లేవు, ఈ సమస్యలు రెండు మూడు రోజుల్లో పరిష్కరించాలని,అధికారులు పట్టించుకోకపోతేఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని మండల ప్రజలు కోరారు.అదేవిధంగా:తల్లాడ మండలం మల్సూర్ తండా గ్రామపంచాయతీలో డ్రైనేజీల్లో మురికి నీరు నిండి,కుళ్ళిపోయిన వ్యర్థాలతో దుర్గంధం వెదజల్లుతుంది. మురికి నీళ్లలో దోమలు వృద్ధి చెంది మలేరియా టైఫాయిడ్, డెంగు జ్వరాలు వస్తున్నాయని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల ఓ మహిళ జ్వరంతో మృతి చెందినట్లు ఆ గ్రామ ప్రజలు తెలిపారు. ఇకనైనా ఆ గ్రామ కార్యదర్శి మండల అధికారులు స్పందించి ఆ సమస్యలు పరిష్కరించాలని తండావాసులు కోరుతున్నారు.

## భగవతి యూత్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ చలివేంద్రం ప్రారంభం






**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 8 పెద్దపల్లి జిల్ల అక్షరం న్యూస్**

ఎన్టిపిసి కృష్ణ నగర్ లో భగవతి యూత్ ఆధ్వర్యంలో మంగళవారం మినరల్ వాటర్ చలివేంద్రం ప్రారంభించారు. గోదావరిఖని ట్రాఫిక్ ఎస్ఐ హరి శంకర్ ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. నిత్యం మినరల్ వాటర్ను అందుబాటులో ఉంచుతామని భగవథీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి గౌడ్ తెలిపారు. ఇలాంటి చలివేంద్రాల ప్రారంభించడం బాటసారులకు ఎంతో మేలు జరుగుతుందని ఎస్ఐ హరి శంకర్ అన్నారు. ఎండాకాలంలో తాగునీరు అందించడం ఎంతో గొప్ప విషయం అని ఆయన భగవతి యూత్ సభ్యులను కొని అభినందించారు. ఈ కార్యక్రమంలో సురేష్ కంకటి రవి గౌడ్ సురేష్ బి సతీష్ కళ్యాణి మౌనిక సరిత సుమలత శ్రీలత కవిత తదితరులు పాల్గొన్నారు

## గత ప్రభుత్వం డబ్బులు లేకుండా కాలి బీరువా మాకు ఇచ్చింది-ప్రభుత్వ విప్ అడ్లూరి.

**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-**





ఆర్టీసీ ఫ్రీ బస్సు పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచిస్తుందని అనడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని,కెసిఆర్ కేటీఆర్ లు ఫ్రీ బస్సు పథకం పై కావాలని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారనిప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రజలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలోప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ప్రారంభించి లబ్ధిదారులకుసన్న బియ్యం పంపిణీ చేశారు.అనంతరం మండలానికి చెందిన 24 మందికి కల్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ అడ్లూరి మాట్లాడుతూ గత ప్రభుత్వం డబ్బులు లేకుండా కాళీ బీరువా మాకు అప్పజెప్పిందని,గడిచిన సంవత్సరంనరలోపు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో 4 సంక్షేమ పథకాలు నెరవేర్చామని,రానున్న రోజుల్లో ఇచ్చిన మిగితా 2 హామీలను తప్పకుండా అమలు చేస్తామని పేదలకు సన్న బియ్యం పంపిణీ కేవలం మన రాష్ట్రంలోనే ప్రారంభం చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో తాసిల్దార్ శేఖర్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు ,ఎంపీ ఓ జక్కుల శ్రీనివాస్ ,ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ గోల్ల తిరుపతి ఎండపల్లి పి ఎస్ సి సి ఎస్ చైర్మన్ రామ్ రెడ్డి వెల్గటూర్ పిఏసిసిఎస్ చైర్మన్ రత్నాకర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి రేషన్ డీలర్లు బండారి తిరుపతి ,వసంతరావు భూ పెల్లి రాజయ్య మెరుగు చంద్రయ్య సత్తయ్య బీరెల్లి శ్రీను గుండాటి దేవన్న (దేవేందర్ రెడ్డి ),నర్సయ్య, వెల్గటూర్ తాజా మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్ తాజా మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి ,బందెల ఉదయ్ గౌడ్ గంద్ర శ్రీకాంత్ రావు పొనుగోటి రామ్మోహన్ రావు,మేరుగు నరేష్ గౌడ్ పాశిగామా తాజా మాజీ సర్పంచ్ బొప్పతిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపతి నరేష్ కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు పూదరి రమేష్ ,నాయిబ్ తాసిల్దార్ గంగాధర్ అర్ ఐ లు రామ్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ రవి రెవెన్యూ సిబ్బంది ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో

# ఫ్రీ మెగా హెల్త్ క్యాంప్ - మన ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఫ్రీ మెగా హెల్త్ క్యాంప్ - మన ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం గా ఏర్పరచుకొని - యశోద హాస్పిటల్ వారిచే ఖమ్మం పట్టణంలోని ఐఎంఏ హాల్ నందు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పూనకల్లు నీరజ, కార్పొరేటర్ కమ్మర్తకు మురళి, అన్నం సేవ ఫౌండేషన్ శ్రీనివాసరావు వారి చే ప్రారంభించారు... ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మేయర్ నీరజా మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల సేవాగుణం మరువలేనిది అసోసియేషన్ వారు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్లు వారి యొక్క కుటుంబ సభ్యులను కూడా ఈ అవకాశం ఉన్నందువలన ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేయర్ సూచించారు. తనంతరం 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి మాట్లాడుతూ రాష్ట్రంలోని 17,000 సభ్యులు ఉన్న సంఘం ఫోటోగ్రాఫర్లు పది రూపాయల సహాయంతో మరణించిన ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు 1,70, 000 రూపాయలు నుండి 2, లక్షల వరకు అంతేకాక వారి పిల్లల చదువులకు ఆర్థిక సాయం చేయడంలో రాష్ట్రంలోని నెంబర్ వన్ సంఘంగా ఉన్నదని అన్నారు... ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎల్ఈడి అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ , ఖమ్మం జిల్లా ఫోటో %డ% వీడియో గ్రాఫర్ల అధ్యక్షులు మారగాని వెంకట్, జిల్లా కోశాధికారి నీరుడు తిరుపతిరావు ఖమ్మం పట్టణ అధ్యక్షులు కమటం రఘు ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు మల్లెల వీరన్న చింతకాని మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు ముదిగొండ అధ్యక్షులు వీరబాబు మధిర మండల అధ్యక్షులు పార్వతి బోనకల్ మండల అధ్యక్షులు నరసింహారావు ఖమ్మం పట్టణ ప్రధాన కార్యదర్శి రంజిత్ కోశాధికారి కేఎస్ బాబా జిల్లా నాయకులుఆర్. కె బాబాయ్ ఆకుల రాంబాబు సంగయ్య జంగం దామోదర్ శ్రీను,సాయి,తిరుపతిరావు,





శ్యామ్, రవి నరేష్, శంకర్, అనిల్, ఓమేగా శ్రీకాంత్,కిశోర్, శివ,సాయి డిజి ప్రెస్ నరసింహారావు, మరియు దాదాపుగా 300 మంది ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ సభ్యులు పాల్గొన్నారు... ఈ కార్యక్రమంలో సిబ్బందికి భోజనాలు ఏర్పాటు చేసిన సాయి ల్యాబ్ నరసరావు కి, ఆర్ధిక సహాయం చేసిన అరుణ్ స్టూడియో అరుణ్ కి, ఐ మార్క్ జగన్ కి సహాయ సహకారాలు అందించిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# నిర్దేశిత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి కావాలి

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జనవరి 1,2026 నాటికి నూతనంగా నిర్మిస్తున్న 7 తహసిల్దార్ కార్యాలయాలు పూర్తి**

**వచ్చే ఉగాది నాటికి మంథని సమీకృత కార్యాలయాలను ప్రారంభించాలి**

**పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్-08 అక్షరం న్యూస్**

పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మన జిల్లాలో చేపట్టిన 7 తహసిల్దార్ నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని, రాబోయే జనవరి 1,2026 నాటికి నూతన తహసిల్దార్ కార్యాలయాల ప్రారంభోత్సవం కావాలని అన్నారు.మంథని పట్టణంలో 4.5 కోట్లతో చేపట్టిన సమీకృత కార్యాలయాల సముదాయం పనులను రాబోయే ఉగాది నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ సమ్మర్ సీజన్ పూర్తయ్యే లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు,డి. ఆర్.డి.ఓ.కాలిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చాతకొండ ఆరో బెటాలియన్ కు రూ. 20 లక్షలు మంజూరు..

## ఎంపీ వద్దిరాజు నిధుల నుంచి కేటాయింపు..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చాతకొండలో గల 6వ బెటాలియన్ లో పలు అభివృద్ధి పనుల కోసం రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ. 20 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు నిధులు కేటాయింపు లేఖను సంబంధిత అధికారులకు అందజేశారు. బెటాలియన్ కమాండెంట్ డి. శివప్రసాద్ రెడ్డి, ఆర్.ఐ జీవి రామారావులు ఖమ్మంలో ఎంపీ రవిచంద్ర ను కలిసి బెటాలియన్ కు నిధులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కొత్తగా ఏర్పడిన తమ బెటాలియన్ కు ప్రత్యేక నిధులు లేకపోవడం చేత అభివృద్ధి పనులు చేయలేకపోతున్నామని చెప్పారు. ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు చేస్తే బెటాలియన్ లో సెల్యూటింగ్ డయాస్ మరియు గ్యాలరీ నిర్మాణ పనులు చేపడతామని అన్నారు. బెటాలియన్ అధికారుల విజ్ఞప్తి మేరకు వద్దిరాజు తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ. 20 లక్షలు మంజూరు చేస్తూ అందుకు సంబంధించిన లేఖను కూడా బెటాలియన్ కమాండెంట్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర కు బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.





# ఎండ దెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## మధ్యాహ్నం 12 నుండి మూడు గంటల వరకు ఇంటిలోనే ఉండాలి



**ఎక్కువ నీరు తాగడం ఆరోగ్యానికి మంచిది**

**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్నకుమారి**

ద

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 8 అక్షరం న్యూస్!**

ఈ వేసవి కాలంలో ఎండ వేడి తీవ్రంగా ఉన్నందున ప్రజలు వేడి వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు మరియు వడదెబ్బ గురి అయ్యే అవకాశం ఉన్నందున తీసుకోవలసిన జాగ్రత్తల పై జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డా. జి. అన్నా ప్రసన్న కుమారి తెలియచేశారు.

జిల్లా వైద్యా, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి మాటల్లోనే....

లిఎండాకాలం లో ఎండ వేడి మరియు వేడి గాలుల వల్ల వడదెబ్బ తగలకుండా ఉండాలంటే చేయకూడనివిలి

-ముఖ్యంగా మధ్యాహ్నం 12:00 నుండి 03:00 గంటల మధ్య ఎండలో బయటకు రాకుండా ఉండండి. ఎండ సమయంలో బయట ఉన్నప్పుడు అధిక శ్రమకు దూరంగా ఉండండి.

-చెప్పులు లేకుండా బయటకు వెళ్ళవద్దు.

-వేసవి ఎక్కువగా ఉండే సమయంలో వంట చేయడం మానుకోండి. వంట ప్రదేశాన్ని తగినంతగా గాలి వచ్చే విధంగా తలుపులు మరియు కిటికీలను తెరవండి.

-ఆల్కహాల్, టీ, కాఫీ మరియు కూల్ డ్రింక్స్ లేదా తీపి పానీయాలను నివారించండి- ఇవి వాస్తవానికి, మరింత శరీర ద్రవాన్ని కోల్పోవడానికి లేదా కడుపులో ఇబ్బందికి కారణం కావచ్చు.

-ఎక్కువ ప్రోటీన్ కలిగిన ఆహారాన్ని మానుకోండి. మరియు నిల్వ ఆహారాన్ని తినవద్దు.

-ఎండలో ఆపి ఉంచినవాహనంలో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలివేయవద్దు. వాహనం లోపల అతి వేడిగా ఉండి వడదెబ్బ తాకవచ్చు.

-యజమానులు మరియు కార్మికుల కోసం

-పని ప్రదేశంలో చల్లని త్రాగునీటిని అందించండి. శరీరంలో నీరు కోల్పోకుండా ఉండటానికి ప్రతి 20 నిమిషాలకు లేదా అంతకంటే ఎక్కువ సార్లు కొంచెం కొంచెం నీరు త్రాగాలని చెప్పండి.

-నేరుగా సూర్యరశ్మిని నివారించేందుకు కార్మికులు జాగ్రత్త వహించండి.

-కార్మికులకు పని ప్రదేశంలో నీడ ఉండేలా చూడండి.

-అధిక శారీరక శ్రమ చేసే ఉద్యోగులకు చల్లని సమయాలకు అంటే ఉదయం మరియు సాయంత్రం వేళలకు షెడ్యూల్ చేయండి.

-బయట ఎండలో పనిచేసే వారి కోసం విశ్రాంతి విరామాల సమయం పెంచండి- కనీసం 1 గంట కార్మిక పని తర్వాత 5 నిమిషాలు విశ్రాంతి ఇవ్వండి.

-అదనపు కార్మికులను కేటాయించండి లేదా పని వేగాన్ని తగ్గించండి.

-కొత్తగా వచ్చిన కార్మికులు వేడి వాతావరణానికి అలవాటు పడేందుకు వారాలు పడుతుంది. మొదటి ఐదు రోజుల పనిలో ఒక రోజులో మూడు గంటల కంటే ఎక్కువ పని చేయవద్దు. పని మొత్తం మరియు సమయాన్ని క్రమంగా పెంచండి.

-వడదెబ్బ లక్షణాలను గుర్తించడానికి కార్మికులకు శిక్షణ ఇవ్వండి.

-శిక్షణ పొందిన ప్రథమ చికిత్స అందుబాటులో ఉండాలి మరియు ఎండ వేడి వలన అనారోగ్యం సంభవించినప్పుడు అత్యవసర ప్రతిస్పందన ప్రణాళిక ఉండాలి.

-గర్భిణీ కార్మికులు మరియు ఆరోగ్య సమస్యలు ఉన్న కార్మికులు లేదా కొన్ని మందులు తీసుకునేవారు వేడిలో పనిచేయడం గురించి వారి వైద్యులతో చర్చించాలి.

-ఆరుబయట పని చేస్తున్నట్లయితే లేత రంగు దుస్తులు ధరించడం ఉత్తమం, పొడవాటి స్లీవ్ షర్ట్ మరియు ప్యాంటు, మరియు నేరుగా ఎండకు గురికాకుండా తలను కప్పుకోండి.

-ఉద్యోగులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించండి.

-కార్యాలయంలో ఉష్ణోగ్రత గురించి సూచనలు చేయండి.

-సమాచార కరపత్రాలను పంపిణీ చేయండి మరియు అధిక ఉష్ణోగ్రతల సమయంలో తమను తాము రక్షించుకోవడానికి యజమానులు మరియు కార్మికులకు శిక్షణను నిర్వహించండి.

-సామూహిక జనసమూహం/క్రీడా పోటీల సమయంలో జాగ్రత్తలు

-అవుట్ డోర్ /ఇండోర్ రద్దీగా ఉండే పరిస్థితులు తీవ్రమైన వేడి వలన అనారోగ్యం కలిగే అవకాశం ఉంది.

-అధిక శారీరక శ్రమ, నేరుగా ఎండ తగలడం, రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో మరియు నీరు, ఆహారం మరియు నీడ అందుబాటులో లేని పరిస్థితిలో ఆరోగ్యాన్ని మరింత దిగజార్చవచ్చు.

-జన సమూహంలో ఉన్నప్పుడు శరీరంలో నుంచి నీరు కోల్పోకుండా చల్లగా ఉండాలి, వడదెబ్బ సంకేతాలు, లక్షణాల గురించి తెలుసుకోవాలి మరియు వెంటనే వైద్య సంరక్షణ తీసుకోవాలి.

**ప్రజారోగ్యం అధిక ఎండ వేడిమి మరియు వేడి గాలులు తీవ్రత చేయవలసినవి**

**సాధారణ ప్రజల కోసం**

-శరీరం నుంచి నీరు కోల్పోకుండా ఉండండి

-మీకు దాహం వేయకపోయినా, వీలైనప్పుడల్లా తగినంత నీరు త్రాగాలి. దాహం అవ్వడం మంచి సంకేతం కాదు.

-ప్రయాణించేటప్పుడు తాగునీరు తీసుకెళ్లండి.

-ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (%ూ=ూ%) ఉపయోగించండి మరియు నిమ్మరసం, వెన్న పాలు/లస్సీ వంటి ఇంట్లో తయారుచేసిన పానీయాలు, ఉప్పు కలిపిన పండ్ల రసాలను తీసుకోండి.

-తర్బూజా, పుచ్చ (వాటర్ మెలోన్), ఆరెంజ్, ద్రాక్ష, పైనాపిల్, దోసకాయ లేదా ఇతర స్థానికంగా లభించే పండ్లు మరియు కూరగాయలు వంటి అధిక నీరు ఉన్న సీజనల్ పండ్లు మరియు కూరగాయలను తినండి.

-శరీరాన్ని ఎండ నుంచి కాపాడుకోండి

-సన్నని వదులుగా, లేత రంగులో ఉండే కాటన్ వస్త్రాలను ధరించడం మంచిది.

-ఎండలో ప్రయాణం చేసేటప్పుడు మీ తలను గొడుగు, టోపీ, పెద్ద టోపీ, టవల్ తో కానీ నేరుగా ఎండ తగలకుండా ఉపయోగించండి.

-ఎండలో బయటకు వెళ్లేటప్పుడు బూట్లు లేదా చప్పల్స్ ధరించండి.

**అప్రమత్తంగా ఉండండి**

-వీలైనంత వరకు ఇంటి లోపల/నీడలో గాలి ప్రసరించే చల్లని ప్రదేశంలో ఉండండి:

-ప్రత్యక్షంగా ఎండ మరియు వేడి తరంగాలను నిరోధించండి: పగటిపూట ఎండా సమయంలో కిటికీలు మరియు కర్టెన్లను మూసి ఉంచండి. చల్లటి గాలిని లోపలికి అనుమతించడానికి రాత్రి వాటిని తెరవండి.

-బయటికి వెళితే, మీ బహిరంగ కార్యకలాపాలను రోజులోని చల్లని సమయాలకు అంటే ఉదయం మరియు సాయంత్రం వరకు పరిమితం చేయండి

-రోజులో చల్లని సమయాల్లో బయటి పనులు చేసుకోండి అలా ప్లాన్ చేయండి.

**లిరిస్క్ ఉన్న వారు**

-ఎండ వేడి ప్రభావము అందరిపై ఉంటుంది అయినాప్పటికీ రిస్క్ ఉన్న ప్రజల పై అదనపు శ్రద్ధ వహించాలి.

-వీటిలో రిస్క్ ఉన్నవారు

-శిశువులు మరియు చిన్న పిల్లలు

-గర్భిణీ స్త్రీలు

**-ఆరుబయట పనిచేసే వ్యక్తులు**

శారీరకంగా అనారోగ్యంతో, ముఖ్యంగా గుండె జబ్బులు లేదా అధిక రక్తపోటుతో మానసిక వ్యాధి ఉన్న వ్యక్తులు చల్లని వాతావరణం నుండి వేడి వాతావరణం వరకు ప్రయాణీకుల శరీరాలు వేడికి అలవాటు పడటానికి ఒక వారం సమయాన్ని అనుమతించాలి, అధిక శ్రమను నివారించాలి మరియు పుష్కలంగా నీరు త్రాగాలి. వేడి వాతావరణంలో గురి కావడం/శారీరక కార్యకలాపాలలో క్రమంగా పెరుగుదల (10-15 రోజులకు పైగా) ద్వారా అలవాటు సాధించబడుతుంది.

**ఇతర జాగ్రత్తలు**

-ఒంటరిగా నివసించే వృద్ధులు లేదా అనారోగ్యంతో ఉన్న వ్యక్తులు ప్రతిరోజూ పర్యవేక్షించబడాలి.

-మీ ఇంటిని చల్లగా ఉంచండి, కర్టెన్లు, షట్టర్లు లేదా సన్షేడ్లను ఉపయోగించండి మరియు రాత్రి కిటికీలను తెరవండి.

-పగటిపూట దిగువ అంతస్తులలో ఉండటానికి ప్రయత్నించండి.

-శరీరాన్ని చల్లబరచడానికి ఫ్యాన్, స్ప్రే బాటిళ్లు, తడిబట్టలు, ఐస్ టవల్స్ ఉపయోగించండి.

-చీలమండ పైన 20ళీ%జ% నీటిలో పాదాలను ముంచడం వల్ల డీహైడ్రేషన్ మరియు మేడి ప్రభావాన్ని తగ్గించడం ద్వారా త్వరగా చల్లబరచ గలుగుతాము.

**వేడి గాలుల ప్రభావం సంబంధిత ఆరోగ్య సమస్యలు**

-ఇంటి బయట మరియు లోపల అధిక ఉష్ణోగ్రతలకు గురికావడం వల్ల వేడి ప్రభావం ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా, వేడి-సంబంధిత అనారోగ్యాలకు దారితీస్తుంది.

-వేడి-సంబంధిత అనారోగ్యాలలో (తేలికపాటి నుండి తీవ్రమైన వరకు)-వేడి దద్దుర్లు (ప్రిక్లీ హీట్), చేతులు, పాదాలు మరియు చీలమండల వాపు, హీట్ క్రాంప్స్ (కండరాల తిమ్మిర్లు), వేడినితో స్పృహ కోల్పోవడం (మూర్ఛ), వేడి అలసట మరియు హీట్ స్ట్రోక్.

-వేడి ఒత్తిడి హృదయ, శ్వాసకోశ, మూత్రపిండాల వ్యాధులు వంటి దీర్ఘకాలిక వ్యాధులను కూడా తీవ్రతరం చేస్తుంది.

వడ దెబ్బ లక్షణాలు

-మగత లేదా మూర్ఛ,

-వికారం లేదా వాంతులు,

-తలనొప్పి

-విపరీతమైన దాహం

-అసాధారణంగా ముదురు పసుపు రంగులో తక్కువ పరిమాణంలో మూత్రవిసర్జన

-వేగవంతమైన శ్వాస మరియు హృదయ స్పందన

-వేడిగాలులు మరియు వడ దెబ్బ నుంచి రక్షించుకోగలం

విపరీతమైన వేడి సమయంలో మీరు లేదా ఇతరులు అనారోగ్యంగా మరియు పైన పేర్కొన్న ఏవైనా లక్షణాలను గుర్తిస్తే, వెంటనే చల్లని ప్రదేశానికి వెళ్లి ద్రవపదార్థాలు తాగాలి. నీరు తాగడం ఉత్తమం. వెంటనే వైద్య సహాయం పొందండి.

లిమీ శరీర ఉష్ణోగ్రతను కొలవండిలి

? కండరాల నొప్పులను (ముఖ్యంగా కాళ్ళు, చేతులు లేదా ఉదరం, చాలా సందర్భాలలో చాలా వేడి వాతావరణంలో నిరంతర వ్యాయామం తర్వాత), కలిగినట్లయితే వెంటనే చల్లని ప్రదేశంలో విశ్రాంతి తీసుకోండి మరియు లవణాలను కలిగి ఉన్న ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్స్ త్రాగండి.

? హిట్ క్రాంప్స్ ఒక గంట కంటే ఎక్కువ ఉంటే వైద్య సహాయం అవసరం

? హిట్ స్ట్రోక్ వైద్య అత్యవసర పరిస్థితి

? ప్రమాద సంకేతాల గురించి తెలుసుకోండి మరియు మీరు గమనించినట్లయితే వెంటనే వైద్య సహాయం తీసుకోండి

? పెద్దలలో అయోమయం, గందరగోళం మరియు ఆందోళన, చిరాకు, మూర్ఛ లేదా కోమాతో మానసిక స్థితిలో మార్పు వేడి, ఎరుపు మరియు పొడి బారిన చర్మం శరీర ఉష్ణోగ్రత ొ40ళీ%జ% లేదా 104ళీ%ఖీ% తలనొప్పి ఎక్కువగా ఉండడం ఆందోళన, మైకము, మూర్ఛ మరియు తేలికపాటి తలనొప్పి కండరాల బలహీనత లేదా తిమ్మిరి వికారం మరియు వాంతులు

-వేగవంతమైన హృదయ స్పందన/వేగవంతమైన, నిస్సార శ్వాస

**పిల్లలలో**

-ఆహారం తీసుకోకపోవడం

-విపరీతమైన చిరాకు

-తగ్గిన మూత్ర విసర్జన

-పొడి నోటి శ్లేష్మం %డ% కన్నీరు రాకపోవడం/ కళ్ళ గుంతలు పడడం

-బద్ధకం/మానసిక స్థితిలో మా

-మూర్ఛలు

-ఏదైనా అవయవం నుండి రక్తస్రావం

(మీరు అధిక శరీర ఉష్ణోగ్రత ఉన్న వ్యక్తిని కనుగొంటే మరియు అపస్మారక స్థితిలో, గందరగోళంగా లేదా చెమట పట్టడం ఆగిపోయినట్లయితే వెంటనే 108కు కాల్ చేయండి)

-మీకు వీలైతే వారిని చల్లని ప్రదేశానికి తరలించండి

-దుస్తులు తొలగించి చర్మానికి చల్లని నీటితో లేదా తడి బట్టతో తుడవడం చేయండి.

-వ్యక్తికి వీలైనంతగా చల్లని గాలి తగిలేలా చూడండి

-ఆ వ్యక్తి స్పృహలో ఉండి నీరు తాగే స్థితిలో ఉన్నట్లయితే చల్లటి మంచినీరు లేదా ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (%ూ=ూ%) , కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, మజ్జిగ వంటి ఇంట్లో తయారుచేసిన పానీయాలు తాగించండి.

# ప్రైవేట్ విద్య పట్ల మోజు వీడాలి

- ప్రభుత్వ పాఠశాలల్లోనేపిల్లల్ని చేర్పించాలని
-రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఏప్రిల్ 8 అక్షరం న్యూస్**

:ప్రభుత్వ పాఠశాలలు ప్రజల ఆస్తులని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. మండలంలోని ఊషన్నపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇటీవల ప్రముఖ కాలిగ్రాఫర్ దిడ్డి సతీష్ పిల్లలకు చేతి రాతలో ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థినీ, విద్యార్థులు వంగ మేఘన, ఆకారపు హరినాథ్ రెడ్డి, అనవేన వైష్ణవి, పెంతల దేవిశ్రీ, పొన్నాల వర్షిత్, ముస్కె కారుణ్యలు చేతిరాతలో అత్యంత ప్రతిభ కనబరిచారు. వీరి ప్రతిభకు మెచ్చి దిడ్డి సతీష్ ప్రశంసా పత్రాలు పంపించగా, ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు సురేష్ , శ్రీవాణిలు మంగళవారం వాటిని పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ప్రజల సొమ్ముతోనే ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయని, ఉన్న ఊరు - కన్నతల్లి లాంటి ప్రభుత్వ పాఠశాలను ఆదరించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి కష్టించి సంపాదించిన వేలాది రూపాయల డబ్బును వృధా చేసుకోవద్దని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. ఊషన్నపల్లి పాఠశాలలో సకల సౌకర్యాలతో పాటు ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, వర్క్ బుక్కులు, స్కూల్ యూనిఫాం, సన్న బియ్యంతో శుచి, రుచికరమైన మధ్యాహ్న భోజనం, ఇతర విద్యా సామగ్రిని ఉచితంగా అందిస్తున్నామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాలలో కంప్యూటర్ విద్యను ప్రవేశ పెడుతున్నామని, ఉచితంగా నవోదయ కోచింగ్ ఇస్తామని ఈర్ల సమ్మయ్య తెలిపారు. తల్లి దండ్రుల కోరిక మేరకు పాఠశాల పిల్లలకు తెలుగు, ఇంగ్లీష్ తో పాటు హిందీ భాషను నేర్పిస్తామన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, టీచర్లు అమృత సురేష్ కుమార్, కొంకటి శ్రీవాణి, పిల్లలు, తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

# అధికారులతో ఎమ్మెల్యే విజయరమణ రావు సమీక్ష సమావేశం



**పెద్దపల్లి టౌన్ మార్చ్ 8 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనుల గురించి పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మరియు మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా పనిచేయాలని సూచించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు.ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రవేక్షించాలని గ్రామీణ, పట్టణ నీటి పారుదల శాఖ అధికారులకు సూచనలు చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు గారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ మరియు గ్రిడ్ ఈ.ఈ పూర్ణ చందర్, ఈ.ఈ శ్రీనివాస్, డి.ఈ.ఈ అనిల్, సతీష్, పంచాయతీ రాజ్ ఈ.ఈ గిరీష్ బాబు, డి.ఈ రాజ్ కుమార్, శ్రీనివాస్, ఎ.ఈ లు , మున్సిపల్ అధికారులు మరియు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీరామ పట్టాభిషేకం సందర్భంగా పాల్వంచ వికలాంగుల కాలనీలో అన్నదానం ప్రారంభించిన..

- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్)**

శ్రీరామనవమి అనంతరం శ్రీరామ పట్టాభిషేకం సందర్భంగా పాల్వంచ పట్టణ పరిధిలోని వికలాంగుల కాలనీలోని అభయాంజనేయస్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సుమారు 2000 మంది భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. కాలనీకి చెందిన భక్తులు, మహిళలతో పాటు కాంగ్రెస్,' పిఐ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ శ్రీరామనవమి అనంతరం జరిగే మహా పట్టాభిషేకం రోజు భక్తులకు అన్నసంతర్పణ చేయడం ఆనవాయితీ అన్నారు. అభయాంజనేయస్వామి దేవాలయం కమిటీ ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, నిర్వాహకులు బండి వెంకటేశ్వర్లు, బాదావత్ జవహర్ లాల్, జనార్ధన రెడ్డి, నూనావత్ వాసు, ఆదినారాయణ, తమ్మిశెట్టి ఏడుకొండలు, నారాయణ, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, బండి అంబేద్కర్, సిపిఐ నాయకులు ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేస్వరరావు, గిరి, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై పోత్కపల్లి పోలీసుల దాడి

**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 08(అక్షరం న్యూస్)**



పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓదెల గ్రామ శివారు పరిసర ప్రాంతం లో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని సమాచారం పై పోత్కపల్లి పోలీసులు వెళ్లి రైడ్ చేసి 04గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 4050/- రూపాయలు, 04 మొబైల్ ఫోన్లు మరియు పేక పత్తలు స్వాధీనం చేసుకున్నారు

ఎస్సై దీకొండ రమేష్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

పేకాట ఆడిన వారి వివరాలను వెల్లడించిన ఎస్సై

1 ఈ రాజశేఖర్
2 ఎండి అజ్జు
3 జి రవి
4 పి అనిల్

పై అందరిదీ ఓదెల గ్రామం తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో పేకాట, కోడి పందాలు ఆన్లైన్ బెట్టింగులు, క్రికెట్ బెట్టింగ్,బహిరంగ ప్రదేశంలో జూదం,మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్ఐ ఫోన్ నెంబర్ 8712656514, కు సమాచారం అందించాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించినారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. . ఇట్టి రైడ్ లో పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తో పాటు, కిషన్ హెడ్ కానిస్టేబుల్ , కానిస్టేబుల్ హరీష్ లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 08 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనుల గురించి పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మరియు మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా పనిచేయాలని సూచించారు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రవేక్షించాలని గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులకు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా అధికారులు, మున్సిపల్ అధికారులు మరియు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

రఘునాథపల్లి సిఐ ఎడవెల్లి కృష్ణారెడ్డి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్ 08:**

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని రఘునా ధపల్లి సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని కంచనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని మరికొందరికి అవగాహన కల్పించడంలో ప్రధాన భూమిక పోషించాల్సిన అవశ్యకత గురించి వివరించారు. లోన్ యాప్... లాటరీల పేరుతో జరుగుతున్న డెబిట్ కార్డు మోసాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉం డాలని సూచించారు. వేసవి సెలవుల్లో కుటుంబ పెద్దలు లేకుండ చెరువులు, కుంటలు, వ్యవసాయ బావులలో ఈతకు పోవద్దని, విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడ్ చేసి ప్రమాదాలను కొనితెచ్చుకోవద్దని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ దూదిమెట్ల నరేష్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ భవన్ కు ఎంపీ సహకారం...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/ 8 వైరా (అక్షరంన్యూస్)**

వైరాలో పెన్షనర్ల సౌకర్యార్థం మీటింగ్ హాల్ నిర్మాణ కోసం ఎంపీ నిధుల నుండి ఈ ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక సహకారం అందిస్తానని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి తెలిపారు. బోర్రా రాజశేఖర్ సహకారంతో ఈ రోజు వైరా మండల పెన్షనర్స్ సంఘ ప్రధాన కార్యదర్శి టీవీ కృష్ణయ్య సూరి ఆధ్వర్యంలో జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కళ్యాణం కృష్ణయ్య ఎం సుబ్బయ్య జిల్లా కార్యదర్శి తాళ్లూరు వేణు వైరా మండల శాఖ బాధ్యులు చల్లా కృష్ణారావు జి సుబ్బయ్య సామినేని వెంకటేశ్వరరావు కె నాగేశ్వరరావు మంగళవారం ఎంపీ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైరా పెన్షనర్స్ భవన్ కు తప్పక ఈ ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక సహకారం అందిస్తానని పెన్షనర్లకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం తప్పక కృషి చేస్తానని తెలిపారు.

# రజతోత్సవ మహాసభను అడ్డుకునేందుకే సిటీ పోలీస్ యాక్టు...

బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/ 8 వైరా (అక్షరంన్యూస్)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఈ నెల 27వ తేదీన జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను అడ్డుకుందుకే ప్రభుత్వం సిటీ పోలీస్ యాక్టును నెలరోజుల పాటు అమలు చేసిందని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఆరోపించారు. జూలూరుపాడు మండలం మాచినేనిపేటతండాలో మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకుల మీద కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక, అడిగిన వాళ్ల మీద తన అక్కసును వెళ్లగక్కుతున్నాడని విమర్శించారు. ప్రశ్నించే గొంతులను నొక్కి పెడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం ప్రతిపక్ష నాయకులపై, బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెడుతూ పోలీసు వ్యవస్థను తన సొంత ఎజెండాకు వాడుకుంటున్నాడని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులని, కేసులకు భయపడరని తెలిపారు. రజతోత్సవ సభ జరగకుండా సీఎం రేవంత్ రెడ్డి చేసే కుటిల ఎత్తులను తిప్పి కొడతామని హెచ్చరించారు. సిటీ పోలీస్ యాక్ట్ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కొండగట్టుకు బయలుదేరిన హనుమాన్ స్వాములు



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, ఏప్రిల్ 8 అక్షరం న్యూస్:**

మండలంలోని మీర్జంపేట గ్రామంలో హనుమాన్ స్వాములు మంగళవారం ఉదయం ఇరుముడి కట్టుకొని సాయంత్రం హనుమాన్ గుడి నుండి హనుమాన్ స్వాములు ఇరుముడి ఎత్తుకొని గురుస్వాములు కన్నె స్వాములందరూ అంగరంగ వైభవంగా భజన పాటలతో సంతోష సంబరాలతో శ్రీరామ హనుమ స్మరణాలతో జైశ్రీరామ్ జై హనుమాన్ అంటూ భక్తి పరవశంతో హనుమాన్ పాటలు పాడుతూ కుటుంబ సభ్యుల సమేతంగా కొబ్బరికాయలు కొట్టి శ్రీ హనుమాన్ అంటూ భజన పాటతో హనుమన్ స్వాములందరూ కొండగట్టుకు బయలుదేరారు ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం గౌడ్,పచ్చిక శివారెడ్డి,బొడ్డుపెల్లి మల్లేష్, బొడ్డుపల్లి శంకర్,పుల్లూరి సాగర్, జనగామ రాజ్ కుమార్, కొప్పుల వంశీ,కొప్పుల వినయ్, కొప్పుల సంతోష్, మామిడి ఐలయ్య, మూల సూర్య, సిరికొండ సూర్య, సిరికొండ అశోక్, సిరికొండ చంటి,పుల్లూరి సాగర్, గుడిమమల్ల సది, గుడిమల్ల వరుణ్,కొండపాక అశోక్, సిరికొండ సతీష్, లగ్గం సమ్మయ్య, గుడిమల్ల వరుణ్, సిరికొండ సతీష్,లగ్గం సమ్మయ్య, పుల్లూరి ప్రవీణ్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వాకు

శ్రీ ఉప్పలమ్మ తల్లి ఉత్సవ ఆహ్వానం..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్)**

కల్లూరు మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి గ్రామంలో 13 ఏప్రిల్ 2025 న జరుపుతున్న శ్రీ ఉప్పలమ్మ తల్లి ఉత్సవంలో పాల్గొన వలసిందిగా టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు ని శ్రేయాస్ మీడియ శ్రీనివాస్ ఆహ్వానించారు.

# టీవీ రంగంలో రూ.4,286 కోట్ల ఒప్పందం.. రిలయన్స్ చేతికి పారామౌంట్ వాటా




దిల్లీ: భారత టీవీ వ్యాపారంలో తమకున్న వాటాలను రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు విక్రయించనున్నట్లు అమెరికాకు చెందిన పారామౌంట్ గ్లోబల్ గురువారం ప్రకటించింది. ఈ మేరకు ఇరు సంస్థల మధ్య 'నిశ్చయాత్మక ఒప్పందం' కుదిరినట్లు వెల్లడించింది. దీనికి నియంత్రణా సంస్థల అనుమతులు లభించాల్సి ఉన్నట్లు తెలిపింది. అలాగే కొన్ని షరతులు కూడా విధించుకున్నట్లు.. వాటికి ఇరు సంస్థలు కట్టుబడితేనే ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేసింది. వయాకామ్ 18 మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌లో పారామౌంట్ గ్లోబల్‌కున్న 13.1 శాతం వాటాలను రూ.4,286 కోట్లతో కొనుగోలు చేసేందుకు ఒప్పందం ఖరారు చేసుకున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. మరోవైపు రిలయన్స్, వయాకామ్ 18, స్టార్ డిస్నీ మధ్య ఏర్పాటు చేయదలచిన జాయింట్ వెంచర్ పూర్తయిన తర్వాతే తాజా కొనుగోలు ఒప్పందం అమల్లోకి వస్తుందని యూఎస్ ఎక్స్ఛేంజీలకు పారామౌంట్ తెలియజేసింది. కొనుగోలు ప్రక్రియ ముగిసిన తర్వాత కూడా పారామౌంట్ తమ కంటెంట్‌ను వయాకామ్18కు అందిస్తుందని వెల్లడించింది. ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తయితే వయాకామ్‌లో రిలయన్స్ వాటా 70.49 శాతానికి పెరుగుతుంది. రిలయన్స్ షేరు గురువారం 0.50 శాతానికి పైగా పెరిగి రూ.2,881 వద్ద ట్రేడవుతోంది. ఇప్పటికే భారత్‌లో తమ మీడియా వ్యాపార కార్యకలాపాలను విలీనం చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్, అమెరికాకు చెందిన వాల్ట్ డిస్నీ కంపెనీలు ప్రకటించిన విషయం తెలిసిందే. పలు భాషల్లో 120 టీవీ ఛానళ్లు (కలర్స్, స్టార్ ప్లస్, స్టార్ గోల్డ్ లాంటి వినోద ఛానళ్లుబీ స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్ 18 లాంటి క్రీడా ఛానళ్లు), రెండు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు (జియో సినిమా, హాట్‌స్టార్), దేశవ్యాప్తంగా 75 కోట్ల మంది వీక్షకుల సంఖ్యతో భారత మీడియా, వినోద రంగంలో అతిపెద్ద సంస్థగా ఇది నిలుస్తుంది. 'ఒప్పందంలో భాగంగా స్టార్ ఇండియాలో వయాకామ్ 18 మీడియా వ్యాపారం విలీనం అవుతుంద'ని ఇరుసంస్థలు తెలిపాయి. విలీనానంతరం సంస్థ విలువ రూ.70,352 కోట్లుగా (8.5 బిలియన్ డాలర్లు) ఉండొచ్చని అంచనా వేసింది. అలాగే సోనీ, నెట్‌ఫ్లిక్స్ లాంటి సంస్థలతో పోటీపడేందుకు విలీనానంతర సంస్థలో రూ.11,500 కోట్లు పెట్టుబడిగా పెట్టేందుకు రిలయన్స్ అంగీకరించింది.

# 7 నిమిషాల మీటింగ్ పెట్టి.. లేఆఫ్‌లు ప్రకటించిన ఐబీఎం




టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోతలు కొనసాగుతూనే ఉన్నాయి. గతేడాది ఆర్థిక మాంద్యం భయాలతో వేలాది మందిని తొలగించిన సంస్థలు.. ఇప్పుడు కృత్రిమ మేధని అందిపుచ్చుకునేందుకు మళ్లీ లేఆఫ్ లు మొదలుపెట్టాయి. తాజాగా టెక్ దిగ్గజం ఐబీఎం తమ సంస్థలో కొంతమందికి ఉద్వాసన పలికింది. మార్కెటింగ్, కమ్యూనికేషన్స్ డివిజన్లలో లేఆఫ్‌లు ప్రకటించింది. అయితే, కేవలం ఏడు నిమిషాల సమావేశంలో ఈ తొలగింపులపై ప్రకటన రావడంతో ఉద్యోగులు షాక్‌కు గురయ్యారు. ఐబీఎం చీఫ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ జొనాథన్ అదాషేక్ ఇటీవల సమావేశం నిర్వహించి.. మార్కెటింగ్, కమ్యూనికేషన్ విభాగాల్లో లేఆఫ్‌లు చేస్తున్నమని ప్రకటించినట్లు కంపెనీకి చెందిన విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఎంతమందిని తొలగించారన్నదానిపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. దీనిపై ఐబీఎం ఇంకా అధికారిక ప్రకటన ఇవ్వలేదు. కాగా.. రానున్న ఏళ్లలో చాలా ఉద్యోగాల స్థానంలో కృతిమ మేధను భర్తీ చేయాలని నిర్ణయించుకున్నట్లు గతేడాది కంపెనీ సీఈఓ అరవింద్ కృష్ణ వెల్లడించిన విషయం తెలిసిందే. ఇందుకోసం కొత్త నియామకాలను నిలిపివేయనున్నట్లు తెలిపారు. "రానున్న ఐదేళ్లలో కంపెనీలో దాదాపు 30శాతం ఉద్యోగుల స్థానంలో ఏఐని తీసుకురానున్నాం. ఇందుకోసం మానవ వనరుల వంటి విభాగాల్లో నియామకాలను తగ్గించడం లేదా నిలిపివేయడం చేస్తాం" అని ఆయన ప్రకటించారు. ఐటీఎం ఇప్పటికే గతేడాది పలు విభాగాల్లో వేలాది మందిని తొలగించింది. ఐబీఎం సహా పలు ప్రముఖ కంపెనీల్లో ఈ ఏడాది కూడా లేఆఫ్‌లు కొనసాగుతున్నాయి. 2024లో ఇప్పటివరకు 200లకు పైగా సంస్థలు దాదాపు 50వేల ఉద్యోగాల కోతలు ప్రకటించినట్లు వెబ్‌సైట్ ద్వారా తెలుస్తోంది.

# బిజినెస్

## ఈ పోస్టాఫీసు పథకంతో నెలకు 9 వేలు ఆదాయం



కష్టపడి సంపాదించిన సొమ్ముపై ఎంతో కొంత రాబడి అందరూ కోరుకుంటారు. కొందరేమో రిస్క్ చేసి అధిక ఆదాయం వచ్చే పెట్టుబడుల్ని ఆశ్రయిస్తారు. మరికొందరు మాత్రం ఎలాంటి రిస్క్ లేకుండా స్థిరమైన ఆదాయం ఆశిస్తారు. అలాంటి వారికోసం పోస్టాఫీసు మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ మంచి ఎంపిక. పెట్టుబడికి భద్రత.. స్థిరమైన నెలవారీ ఆదాయం పొందాలనుకొనేవారు ఈ స్కీమ్‌ను పరిశీలించొచ్చు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు ఉద్యోగ విరమణ తర్వాత నెలవారీ ఖర్చుల కోసం కచ్చితమైన ఆదాయం పొందాలనుకొంటే ఈ పథకం ఉపయోగకరంగా ఉంటుంది. పోస్టాఫీసు అందించే చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో పోస్టాఫీసు మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ఒకటి. ఇందులో ఒకేసారి పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టి 5 ఏళ్ల పాటు నెలవారీ ఆదాయం పొందొచ్చు. పెట్టుబడిదారులు డిపాజిట్ చేసిన సొమ్ముకు మార్కెట్‌తో సంబంధం ఉండదు. అంటే మీ డిపాజిట్ సేఫ్ అన్నమాట. స్థిరమైన ఆదాయం అందించే పథకంగా మంచి ప్రజాదరణ పొందింది. ఈ పథకంలో డిపాజిట్ చేయాలనుకుంటే ఈ స్కీమ్ అర్హతలు, వడ్డీ, మెచ్యూరిటీ.. తదితర వివరాలు ఇప్పుడు చూద్దాం..పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌లో ఖాతాను ఎవరైనా సరే వ్యక్తిగతంగా, జాయింటుగా (గరిష్ఠగా ముగ్గురు వ్యక్తులు) తెరవొచ్చు. 10 ఏళ్లు నిండిన పిల్లల పేరుపై గార్డియన్ (మైనర్ ఖాతా) ఖాతా తెరవొచ్చు. ఈ పథకంలో కనీసం రూ.1,000 పెట్టుబడిగా పెట్టొచ్చు. సింగిల్ ఖాతాలో గరిష్ఠంగా రూ.9 లక్షలు, ఉమ్మడి ఖాతాలో అయితే గరిష్ఠంగా రూ.15 లక్షలు పెట్టుబడి పెట్టొచ్చు. ప్రస్తుతం ఈ పథకంపై 7.4 శాతం వడ్డీ ఇస్తున్నారు. మెచ్యూరిటీ పూర్తయ్యేవరకు ప్రతి నెలా వడ్డీ చెల్లిస్తారు. ఈ పథకం కింద లభించే వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుందనే విషయం గుర్తుంచుకోవాలి. ఎంఐఎస్ ఖాతా తెరిచిన తర్వాత ఐదేళ్లకు మెచ్యూరిటీ పూర్తవుతుంది. ముందస్తు ఉపసంహరణ చేస్తే నిబంధల ప్రకారం వడ్డీపై కొంత శాతాన్ని మినహాయించి మిగిలిన మొత్తాన్ని తిరిగి ఇస్తారు. ఉదాహరణకు.. మీకు నెలవారీ రూ.5,550 ఆదాయం రావాలనుకుంటే రూ.9 లక్షలు ఎంఐఎస్ స్కీమ్‌లో డిపాజిట్ చేయాలి. ఇక జాయింట్ ఖాతా తెరిచి రూ.15 లక్షలు డిపాజిట్ చేసిన వారికి రూ.9,250 నెలవారీ డబ్బు వస్తుంది. మీ నెలవారీ ఖర్చు, కావాలనుకొనే ఆదాయం ఆధారంగా మదుపు చేయొచ్చు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## పుల్లల నడుమ పూల గుత్తులు..



పాలపొడి డబ్బా, ఖాళీ గాజు సీసాలు వంటివి ఇంట్లో వృథాగా ఉంటే వాటిని అందమైన గృహోపలంకరణలుగా మార్చుకోవచ్చు. కళాత్మకంగా తీర్చిదిద్ది భోజనబల్లకు కొత్తందనాన్ని తీసుకురావొచ్చు. ఎండిన పుల్లలు లేదా వెదురు బద్దలు సేకరించాలి. జిగురు, పురికొస, రంగురంగుల రిబ్బన్లు సిద్ధం చేసుకోవాలి. ఖాళీ సీసాకు బయటివైపు జిగురురాసి, వరుసగా పుల్లలను అంటించి ఆరనివ్వాలి. ఇప్పుడీ సీసాలో మనీప్లాంట్ లేదా ఏదైనా ఇండోర్ మొక్కనుంచి సరిపడా నీరు నింపితే చాలు. గది కిటికీలో ఉంచితే పుల్లలమధ్య మొక్క పెరుగుతున్నట్లు అనిపిస్తుంది. లేదనుకోండి.. రంగురంగుల కాగితాలు, వస్త్రాలతో పూల గుత్తులను సిద్ధం చేసి సర్దితే చూడటానికి ఫ్లవర్‌వాజ్‌లా మారిపోతుంది. దీన్ని టీపాయి లేదా భోజనబల్ల మధ్యలో ఉంచితే కొత్తగా కనిపిస్తుంది.

## పురుషులు ఈ 5 చిట్కాలు...

### -పాటిస్తే జుట్టు రాలడం మరియు చుండ్రు సమస్య దరిచేరదు..



చల్లని వాతావరణం మీ జుట్టు యొక్క సహజ షైన్‌ను పాడు చేస్తుంది. మీరు జుట్టు దురద, జుట్టు రాలడం లేదా చుండ్రును అనుభవించవచ్చు. అవును, శీతాకాలంలో ప్రజలు తరచుగా ఎదుర్కొనే కొన్ని జుట్టు సమస్యలు ఉన్నాయి. వాటిని నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు. ముఖ్యంగా పురుషులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లని వాతావరణం మీ జుట్టు యొక్క సహజ ప్రకాశాన్ని నాశనం చేస్తుంది. మీరు చలికాలంలో తల దురద, జుట్టు రాలడం లేదా చుండ్రును అనుభవించవచ్చు. అవును, శీతాకాలంలో ప్రజలు తరచుగా ఎదుర్కొనే కొన్ని జుట్టు సమస్యలు ఉన్నాయి. వాటిని విస్మరించడం మంచిది కాదు. ముఖ్యంగా పురుషులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. జుట్టు సంరక్షణ మహిళలకే కాదు పురుషులకు కూడా చాలా అవసరం. చాలా మంది పురుషులు సాధారణంగా తమ జుట్టు ఆరోగ్యం గురించి ఆలోచించరు. పురుషులు తరచుగా జుట్టు సంరక్షణను నిర్లక్ష్యం చేయడానికి ఒక కారణం పొట్టి జుట్టుకు మెయింటెనెన్స్ అవసరం లేదు అనే అపోహ. శీతాకాలంలో జుట్టుకు చాలా శ్రద్ధ మరియు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.

**మీ జుట్టుకు నూనె వేయండి :**
చలికాలంలో, మీ చర్మంలాగా మీ తల కూడా పొడిబారుతుంది. ఫలితంగా, జుట్టుకు పోషణ మరియు తేమను అందించడం ఆరోగ్యకరమైన జుట్టును నిర్వహించడానికి చాలా ముఖ్యం. నూనె రాయడానికి అత్యంత భావవంతమైన పద్ధతుల్లో ఒకటి. కొద్దిగా కొబ్బరి, ఆలివ్ లేదా బాదం నూనెను మీ తలకు మసాజ్ చేసి, ఒక గంట లేదా రెండు గంటల పాటు అలాగే ఉంచి, ఆపై కడిగే యండి.

**జుట్టును కండిషనింగ్ చేయడం చాలా అవసరం:**
మీ జుట్టును కండిషన్ చేయడం అనేది డ్యామేజ్ కాకుండా రక్షించడానికి దానిపై రక్షిత పొరను ఉంచడం లాంటిది. ఇది మీ జుట్టును తేమగా ఉంచుతుంది. కాబట్టి, మీరు స్నానం చేసిన తర్వాత ఎల్లప్పుడూ కండీషనర్ ఉపయోగించండి.

**అవసరమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని తినండి**
శీతాకాలపు నెలలలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని నిర్వహించండి. మీ ఆహారం మీ జుట్టు ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. నీరు త్రాగండి మరియు ఆరోగ్యకరమైన ఆహారం తినండి. జంక్ ఫుడ్, వేయించిన ఆహారాలు మరియు చక్కెర అధికంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండండి. ఇది మీ జుట్టు ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా మీ మొత్తం ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది.
టోపీలు మరియు టోపీలు కేవలం ఫ్యాషన్ మాత్రమే కాదు, శీతాకాలపు వాతావరణం నుండి మీ చర్మాన్ని కాపాడతాయి. ఇది చల్లని శీతాకాలపు గాలి, మీ ఆఫీసు లేదా ఇంటిలోని మరియు సూర్యుని హానికరమైన కిరణాల నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. కాబట్టి, మీరు బయలుదేరే ముందు, మీ తలకు తప్పనిసరిగా స్కార్ఫ్ లేదా టోపిని ధరించండి.

**రోజూ హెయిర్ జెల్‌లను ఉపయోగించవద్దు.**
మీ జుట్టును స్టైల్ చేయడానికి మీరు ప్రతిరోజూ ఉపయోగించే హెయిర్ జెల్స్ జుట్టుకు హాని కలిగిస్తాయి. హెయిర్ జెల్స్ మీ జుట్టును మరియు వివిధ జుట్టు సమస్యలను కలిగిస్తాయి.

## సాంబ్రాణి ధూపం వేద్దామా..!



'సాంబ్రాణి వాసన బానే ఉంటుంది కానీ.. ఆ పొగను ఎక్కువసేపు భరించలేం..!', 'వ్యక్తిగత అవసరాలకు తగినట్లుగా కొత్తకొత్త వస్తువులు వచ్చేస్తున్నట్లు సాంబ్రాణి కూడా తక్కువ పొగతోనూ మంచిమంచి వాసనల్లోనూ దొరికితే ఎంత బాగుంటుందో..!', 'అసలు ధూపం వేయకుండా ఇల్లు సాంబ్రాణి వాసనతో నిండిపోతే..!'...ఇలా కోరుకునేవారికోసం ఇప్పుడు అది కూడా రకరకాలుగా దొరికేస్తోంది తెలుసా...పసిపిల్లలకు తలస్నానం చేయించాక... వాళ్లకు సాంబ్రాణి పొగను వేస్తుంటారు ఇంట్లోని పెద్దవాళ్లు. ఎందుకూ అంటే... తల వెంటనే ఆరిపోతుందనీ, త్వరగా జలుబు చేయదనీ, ఆ వాసన జుట్టుకు పట్టుకోవడంతోపాటూ వాళ్లు మరో రెండుగంటలు ఎక్కువగా నిద్రపోతారనీ చెబుతుంటారు. అందుకే అమ్మమ్మలూ, నానమ్మల కాలం నుంచీ పిల్లలకు సాంబ్రాణి పొగ వేయడాన్ని ఓ సంప్రదాయంగా పాటిస్తున్నారు. అలాగే పూజగదిలో కాస్త సాంబ్రాణిని వెలిగిస్తే, లేదా అప్పుడప్పుడూ దాంతో ఇల్లంతా ధూపం వస్తే పాజిటివ్ ఎనర్జీ సొంతమై... మానసిక సాంత్వన కలుగుతుందనే నమ్మకమూ ఉంది. వీటన్నింటి కారణంగానే నేటికీ సాంబ్రాణి వాడకం తగ్గకుండా కొనసాగుతోంది. అలాంటి సాంబ్రాణి ఇప్పుడు నేటి అవసరాలకు తగినట్లుగా కొత్తకొత్త రూపాల్లోకి మారిపోయి... కోరుకున్న సువాసనలతో, ఆయుర్వేద సుగుణాలతో, నూనె రూపంలో, ఆగరుబత్తీల తరహాలో, తక్కువ పొగ వచ్చేలా... రకరకాలుగా అందుబాటులో ఉంది. కోరుకున్న సువాసనలో...సాధారణంగా అగరుబత్తీలతో పోలిస్తే సాంబ్రాణి వాసన ఎప్పుడూ ఒకేలా ఉంటుంది. కానీ తయారీదారులు ఇందులోనూ కొత్త పరిమళాల్ని చేర్చడంతో సాంబ్రాణి కూడా తులసి, పసుపు, జువ్వాది, కర్పూరం, విభూది, గంధం... తదితర వాసనల్లోనూ దొరుకుతోంది. అంతేకాదు– వట్టివేరు, జటమానసీ, కమలాఫలం/నిమ్మతొక్కలు తదితరాలు కలిపిన ఆయుర్వేద సుగుణాలతోనూ అందుబాటులో ఉంది. అలాగే, దీన్నుంచి వచ్చే సువాసన ఎంత బాగున్నా సరే.. కొందరికి పొగ పడకపోవచ్చు. ఇలాంటివారికి పొగ తక్కువగా వచ్చేలా లో స్మోక్ అగరుబత్తీలనూ తీసుకొచ్చారు. ధూప్‌స్టిక్స్ కూడా కేవలం సాంబ్రాణి సువాసనకే పరిమితం కాకుండా లావెండర్, జాస్మిన్, రోజ్ వంటి పూల సువాసనలతో పరిమళిస్తున్నాయి.

# గాంధీ నగర్ అంగన్వాడీ కేంద్రములో పోషణ అభియాన్



చొప్పదండి/ కరీంనగర్,ఏప్రిల్ 08 (అక్షరం న్యూస్)

పోషన్ పక్షంలో భాగంగా మంగళవారం రోజు చొప్పదండి పట్టణం లోని గాంధీనగర్ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీల బరువును నిర్ధారించారు. డెలివరీ గురించి అవగాహనా కలిపించారు.గర్భిణలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి సూచించారు.

ఈ కార్యక్రమములో ఏఎన్ఎమ్ పుష్ప,,ఆశ పద్మ,అంగన్వాడీ టీచర్ దేవమని హాజరు అయినారు.

## వెదురుగట్ట లో జరిగిన పోషణ్ అభియాన్



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 08 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలంలోని వెదురుగట్ట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం లో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈయొక్క పోషణ అభియాన్ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల ఎత్తు, బరువును చూసి రికార్డ్ చేసుకున్నారు. వైద్యులు గర్భిణీ స్త్రీలను ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈయొక్క కార్యక్రమంలో డాక్టర్లు అయేషా బేగం, రాహుల్, ఫార్మాసిస్ట్ పావని, అంగన్వాడీ టీచర్ జీ. రమ, ఐకేపీ సీఏ కార్తీక, లావణ్య, ఆశా కార్యకర్త స్వరూప, అంగన్వాడీ ఆయా జ్యోతి, నలుగురు గర్భిణీ స్త్రీలు, ఏడుగురు బాలింతరాలు, తల్లులు, నలుగురు కిషోర బాలికలు పాల్గొన్నారు.

## సెర్ పోర్టల్ ద్వారా రికవరి చేసిన మొబైల్ ఫోన్ ను బాధితులకు అప్పగించిన ఎస్సై దీకొండ రమేశ్



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 08(అక్షరం న్యూస్)

పోత్కపల్లి పోలీస్ సే సందర్భంగా పోత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేశ్ మాట్లాడుతూ... ప్రజలు ఎవరైనా తమ సెల్ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వారు సెర్. పోర్టల్ . ద్వారా అట్టినెంబర్ ను వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ లను పట్టుకోవడం జరుగుతుందని, కావున ప్రజలు ఈ సెర్ అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## ఇన్సూరెన్స్ తో కుటుంబ భద్రత కల్పించిన రాహుల్ గౌడ్




ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 08(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పోత్కపల్లి మారుతి ఆటో యూనియన్ డ్రైవర్లకు 10 లక్షల ఇన్సూరెన్స్ తన సొంత ఖర్చులతో చేయించిన కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సిరిసెటి రాహుల్ గౌడ్ ఒక్కొక్క వ్యక్తికి 560 రూపాయల చొప్పున మొత్తం యూనియన్ సభ్యులకు 10 లక్షల ఇన్సూరెన్స్ చేపించి ఆటో కార్మికుల కుటుంబ సభ్యులకు భద్రత కల్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సిరి శెట్టి రాహుల్ గౌడ్ మాట్లాడుతూ నిత్యం రోడ్డు మీద అనేక సమస్యలతో బాధపడుతూ నిత్యం కుటుంబ పోషణ కోసం ఆటో నడుపుకుంటూ ప్రమాదపంచుటలో ప్రయాణం చేస్తున్న ఆటో కార్మికులకు ఇన్సూరెన్స్ చేసి ఆటో కార్మికుల కుటుంబాలకు భద్రత కల్పించాలని ఒక ఆలోచనతో ఇలా చేయించడం జరిగిందని ఇలా చేయించినందుకు ఇంత మంది కుటుంబాలకు భద్రత కల్పించినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ మా కుటుంబాల భద్రత కోసం తన సొంత ఖర్చులతో ఒక వ్యక్తికి 10 లక్షల ఇన్సూరెన్స్ ఇన్సూరెన్స్ చేయించినందుకు కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు రాహుల్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు ప్రతి ఒక్కరూ రాహుల్ గౌడ్ కి రుణపడి ఉంటామని మా కుటుంబాల భద్రత దృష్టిలో ఉంచుకొని మాకు ఇన్సూరెన్స్ చేయించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు మరియు రాహుల్ గౌడ్ పాల్గొన్నారు

# నాడు అంబేద్కర్ ను అవమానించి నేడు జై భీం యాత్రలా

## బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి



చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్ 08 (అక్షరం న్యూస్)

భారత ఉపఖండంలోనే అత్యంత విద్యావంతులు, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను అనేక ఇబ్బందులకు గురిచేసి తనకు తానుగా న్యాయ శాఖ మంత్రి గా రాజీనామా చేసేలా చేసి నేడు జై బీమ్ జై సంవిధాన్ అంటూ యాత్రలు చేయడం

విడ్డూరమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి విమర్శించారు

మంగళవారం రోజున బోయిన్ పల్లి మండలం కేంద్రంలోని ఒక సామాజిక భవనంలో బిజెపి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురాం ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ 1952, 1954, రెండు ఎన్నికలలో కూడా

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి గా కీర్తించబడ్డ బాబాసాహెబ్ అంబేద్కర్ పై ఇంటర్ పాస్ కానటువంటి వ్యక్తిని నిలబెట్టడమే కాక డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నియోజకవర్గంలో అంబేద్కర్ ను ఓడించాలని జవహర్లాల్ నెహ్రూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన విషయాన్ని సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతటితో ఆగకుండా తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం బాబాసాహెబ్ రచించిన భారత రాజ్యాంగాన్ని 90 సార్లు సవరించి నేడు రాజ్యాంగాన్ని రక్షించాలంటూ ర్యాలీలు నిర్వహించడం నూరు ఎలుకలను తిన్న పిల్లి హజ్ యాత్ర చేసిన చందంగా ఉందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ భారత రాజ్యాంగాన్ని గౌరవించిన చరిత్ర లేదని స్వార్థ రాజకీయాల కోసం దేశంలో ఎమర్జెన్సీ విధించి

తన అభిప్రాయాలతో విభేదించిన వాళ్లను జైళ్లలో బంధించి పత్రికా స్వేచ్ఛను సెన్సార్ చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని పర్యటనలు నిర్వహించడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని కాంగ్రెస్ నాయకులు గ్రహిస్తే మంచిదని హితబోధ చేశారు.స్థానిక సంస్థలైన, గ్రామపంచాయతీలకు మండల జిల్లా పరిషత్ లకు మున్సిపాలిటీలకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికల నిర్వహించాలని రాజ్యాంగంలో రాసి ఉందని గ్రామపంచాయతీ పాలకవర్గాల సమయం ముగిసినప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా రాజ్యాంగాన్ని ఎందుకు ఉల్లంఘిస్తున్నదో కాంగ్రెస్ పార్టీ ఈ సందర్భంగా ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు.

రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల తమకు తాము భారతరత్న బిరుదులు ఇచ్చుకున్నటువంటి కాంగ్రెస్ ప్రధానులు జవహర్లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీలు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి మహా పురుషునికి భారతరత్న ఇవ్వకపోవడం యావత్ భారత ప్రజలను అవమానించడమేనన్నారు. పల్లె నుంచి ఢిల్లీ దాకా కాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకుపోతున్నాడంతో నేడు కాంగ్రెస్ పార్టీకి

మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్, భారత రాజ్యాంగం గుర్తుకు రావడం ఆపదమొక్కులు తప్ప మరొకటి కాదని ఆయన ఎద్దేవా చేశారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పరశురామ్ ఎడపల్లి, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నర్సింహ చారి, మాజి మండల అధ్యక్షులు గుడి రవిందర్ రెడ్డి, ఎస్సీ మోర్చ మాజి మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, ఓబీసీ మోర్చ మాజి మండల అధ్యక్షులు బొంగోని అశోక్ గౌడ్, అనెమల్ల మోహన్ బాబు, సీనియర్ నాయకులు స్వామికుమార్, కిరణ్ రజూరి, మిర్యాల శరత్ చంద్ర రెడ్డి, కందారపు వెంకటేశ్, జువెంతుల శ్రీనివాస్ రెడ్డి, బూత్ అధ్యక్షులు సారంపల్లి రాజు, భోగోజి గంగాధర్ చారి, బ్రహ్మప్రసాద్, రామనుజం, రజినీకాంత్, సాయికుమార్, రంజిత్, రాజేశం, నాగరాజు, జగిరి వేణు, వినయ్, చంద్రయ్య, వెంకటేశ్, తిరుపతి, వంశీ, మధు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని కలిసిన మద్నూర్ వాసి సాయి పటేల్



మద్నూర్ /ఏప్రిల్ 08 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ రత్నం సాయి పటేల్ (జహీరాబాద్ ఎలక్షన్ ఇంచార్జ్ ) రాహుల్ గాంధీని కలువడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ వేదిక గా జరిగింది. ఈ సమావేశానికి దేశ స్థాయి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో సాయి పటేల్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ని కలువడం జరిగింది. మహాత్మ గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష్య పదవి చేపట్టి 100 ఏళ్ళు కావడం, సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. పార్టీ విస్తృత సమావేశంలో రాహుల్ గాంధీని ప్రత్యకంగా సాయి పటేల్ కలిసి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు పరుస్తున్న సంక్షేమ పథకలు, జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి కు పాటు పడుతున్న జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు అభివృద్ధి పనులను తెలియజేశారు. రాష్ట్ర సరిహద్దుకు ఉన్నటువంటి జుక్కల్ నియోజక వర్గం విద్య, వైద్య హబ్బులుగా మార్చి సహకారాలు అందించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీలతో గెలుపొందటం ఖాయం అనీ తెలిపారు. ఈ సమావేశం అహ్మదాబాద్ లో రెండు రోజులు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు పాల్గొనడం జరిగింది. సి. డబ్ల్యుసి సమావేశంలో రాహుల్ గాంధీ బీజేపీ పార్టీ వైఫల్యాలు ప్రజలలో తీసుకోవెల్లాలని కోరారు. ఈ సమావేశంలో దేశ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ ఐఐటి లో గెలుపొందిన విద్యార్థులకు సీల్డ్ మెమొంట్ లను అందించిన కార్పొరేటర్ తోట రామారావు గోవిందమ్మ







ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్)

ఖమ్మం గాంధీచౌక్ భక్త పోతన వీధి లో ఉన్న వండర్ కిడ్స్ హై స్కూల్ నందు ఇటీవలే జరిగిన సైన్స్ ఎక్స్పో ఒలంపియాడ్ ఐఐటి లో గెలుపొందిన విద్యార్థిని , విద్యార్థులకు సీల్డ్ మెమొంట్ లను కరస్పాండెంట్ కె శ్రీధర్ రెడ్డితో కలిసి కార్పొరేటర్ తోట రామారావు గోవిందమ్మ అందజేశారు . ఈ సంధ్భంగా వారు మాట్లాడుతు విద్యార్థులు చదువులో బాగా రాణించాలని ,పేద బడుగు వర్గాల విద్యార్థులకు చక్కటి బోధన అభ్యాసని అందిస్తున్న పాఠశాల యజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు . వచ్చిన అతిథులను పాఠశాల ఉపాధ్యాయుని బృందం శాలువాలతో ఘనంగా సన్మానించారు . అలాగే వచ్చిన అతిధి గణిత ఉపాధ్యాయుడు ఎస్.కె జానిమియా ని సన్మానించారు . ఈ కార్యక్రమంలో నరసింహ రెడ్డి , పూర్ణబిందు , చామకూరి రమేష్ , ఝాన్సీ రెడ్డి , జానిమియా , తదితరులు పాల్గొన్నారు .

# నాగేంద్రమా.. ఆర్థికంగా ఎదగాలమ్మా..

## ఇందిరా మహిళా శక్తి స్థాల్ ప్రారంభోత్సవంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్)

ఏన్కూరు: మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన టీ స్థాల్ ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి.. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తో కలిసి మంగళ వారం ప్రారంభించారు.ఈ సందర్భంగా బోణీ చేసిన ఎంపీ రఘురాం రెడ్డి.. ఆ స్థాల్ నిర్వాహకురాలు నాగేంద్ర తో మాట్లాడుతూ.. వ్యాపారం బాగా జరగాలని, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన భద్రాద్రి ప్రజల్లో నిరుత్సాహాన్ని నింపింది

- ప్రజల ఆశలపై నీళ్లు చల్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- భద్రాద్రి పట్టణ సమస్యలపై నోరు విప్పని ముఖ్యమంత్రి
- సమస్యలపై ప్రస్తావించని అసమర్థ ప్రజా ప్రతినిధులు
- ప్రశ్నిస్తారనే సిపిఎం కార్యకర్తల అక్రమ అరెస్టులు.
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఎప్రిల్ 8 /అక్షరం న్యూస్ : పట్టణ సమస్యలపై ప్రకటన చేస్తారని ఎదురు చూసిన పట్టణ ప్రజల ఆశలపై ముఖ్యమంత్రి నీళ్లు చల్లారని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. భద్రాద్రి అభివృద్ధి పై గత ప్రభుత్వం చూపిన వివక్షతే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించిందని, భద్రాద్రి అభివృద్ధి పై ముఖ్యమంత్రి నోరు విప్పకపోవటం దుర్మార్గమని అన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణానికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకువచ్చే ఆనవాయితీని కొనసాగించిన ముఖ్యమంత్రి ని స్వాగతిస్తున్నామని, సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తూ ఓ గిరిజన కుటుంబంలో భోజనం చేయడాని అభినందిస్తున్నామని మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. అదే సందర్భంలో గత ముఖ్యమంత్రిలానే భద్రాచలం అభివృద్ధి పట్ల ఎటువంటి ప్రకటన చేయకుండా వివక్షతను ప్రదర్శించడం సరైనది కాదని అన్నారు. భద్రాచలం పట్టణ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లలేని అసమర్థ ప్రజాప్రతినిధులు ఉండడం ప్రజల దౌర్భాగ్యం అని అన్నారు. శ్రీరామనవమికి వారం రోజులు ముందుగానే సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ సమస్యలపై ఆందోళనలు, నిరాహార దీక్షలు నిర్వహించి ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలను తీసుకెళ్లేందుకు ప్రయత్నించినప్పటికీ ప్రభుత్వం, పోలీసులు అక్రమ అరెస్టులు చేసి అడ్డుకోవడం అప్రజా స్వామికమైన చర్యని అన్నారు.పోలవరం బ్యాక్ వాటర్ తో గోదావరి ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత పరిష్కారం చూపకుండా బిజెపి ప్రభుత్వం మోసం చేసింది. దక్షిణ అయోధ్య గా పేరుగాంచిన భద్రాచాలాన్ని కావాలనే ప్రభుత్వాలు పట్టించుకుకోటం లేదని విమర్శించ్చారు. ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలిపేందుకు ప్రకటన చేస్తారని ఎదురుచూసిన ప్రజల ఆశలపై ముఖ్యమంత్రి నీళ్లు చల్లారని అన్నారు. నాలుగు రాష్ట్రాల సరిహద్దుగా భద్రాచలం ఏజెన్సీ కేంద్రంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భద్రాచలం పట్ల కక్షపూరిత ధోరణిని ప్రదర్శిస్తుందని పోలవరం ముంపు సమస్యతోపాటు ఐదు పంచాయతీల సమస్యపై ముఖ్యమంత్రి బాధ్యత తీసుకొని కేంద్రం వద్దకు అఖిలపక్షంను తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రామాలయం అభివృద్ధితోపాటు భద్రాచలం పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని, భద్రాచలం ఏజెన్సీ కేంద్రంగా న్యాయ కళాశాల తో పాటు స్పోర్ట్స్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి.సంతోష్ కుమార్,డి సీతాలక్ష్మి లు పాల్గొన్నారు..





# విద్యార్థులతో కలిసి..సన్నబియ్యం భోజనం చేసి..

**ఏన్కూరు కస్తూర్బా విద్యాలయాన్ని సందర్శించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్)

ఏన్కూరు: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి.. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తో కలిసి మంగళవారం సందర్శించారు. వంటశాలను పరిశీలించి.. మెనూ పాటిస్తున్నారా లేదా అని సిబ్బందిని ప్రశ్నించారు. అనంతరం.. రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన సన్నబియ్యం తో వండిన భోజనాన్ని విద్యార్థినులతో కలిసి తిన్నారు. ఈ సందర్భంగా పిల్లలతో మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో శ్రద్ధతో సన్న బియ్యం సరఫరా చేస్తోందని.. కాస్మోటిక్ చార్జీలు పెంచిందని.. బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ మండల అధ్యక్షులు స్వర్ణ నరేందర్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు ప్రభావతి రెడ్డి, కానుగుల రాధకృష్ణ, మేడా ధర్మారావు, నల్లమల శివ, వాసిరెడ్డి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# అప్పులతో ఎంతకాలమీ పాలన !


ఏప్రిల్ 8( అక్షరంన్యూస్)

ఉచిత పథకాలతో ఆర్థిక పరిస్థితి ఎలా దెబ్బతిందో చూస్తున్న మనం..ఇంకా అలాంటి వాటి కోసం కక్కుర్తి పడుతున్న రాజకీయనేతల కారణంగా అభివృద్ధి కుంటుపడుతోంది. ఇకపోతే ప్రతిదానికి కేంద్రాన్ని దేబురించే పరిస్థితి పోవాలి. ఆదాయం ఉన్నమేరకు ప్రణాళికలు ఉండాలి. అప్పులు చేసి, ఉచిత పథకాలను కొనసాగించే దౌర్భాగ్యం సరికాదు. సొంతంగా రాష్ట్రాలను అభివృద్ధి చేసి, ఆదాయాలను సంపాదించి పెట్టేలా చేయాలి. ఉమ్మడి ఎపి నుంచి విడివడ్డ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఇప్పుడు ఆర్థికంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. లక్షల కోట్లు అప్పులు చేసినా ప్రజల సమస్యలు తీరలేదు. అయినా పాలకుల్లో మార్పు కానరావడం లేదు. ఉచిత పథకాలు వద్దని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పదేపదే హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా పాలకులు పట్టించు కోవడం లేదు. కిలో రూపాయికే సన్నబియ్యం గురించి తెలంగాణ కాంగ్రెస్ పాలకులు గొప్పలు చెబుతున్నారు. ఎప్పుడో 40 ఏళ్ల క్రితం నాటి సిఎం ఎన్టీఆర్ ప్రవేశ కిలో రెండురూపాయల బియ్యం పథకాన్ని ఓటుబ్యాంక్ రాజకీయాలకు ఉపయోగించు కుంటున్నారు. దీంట్లో జరుగుతున్న దుబారా పట్టించుకో వడం లేదు. అభివృద్ధిచేయడం ద్వారా సంపద సృష్టించి ప్రజలను స్వయం సమృద్ధిగా బతికేలా చేయాల్సిన నేతలు ప్రభుత్వ ఖాజానాను కొల్లగొట్టి దోచిపెడుతున్నారు. డబ్బుల పందేరం వల్ల అభివృద్ధి ఆగిపోయి..రాష్ట్రం దివాళా తీస్తున్నా పట్టించుకోని నేతల కారణంగా అన్ని రంగాల్లో వైఫల్యాలను చూస్తున్నాం. ప్రజలకు మేలు చేసే పనులు చేసి ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలవాల్సిన నేతలు పథకాల పేరుతో ప్రజలను ఓటు బ్యాంకుగా తయారు చేసుకుం టున్నారు. ఈ పందేరం అభివృద్ధి పనులపై ఖర్చు పెట్టి ఉంటే ఆయా రంగాలు పురోగగమించేవి. కనీస మౌలిక వసతులు సాగు, తాగునీరు. రోడ్లు, డ్రైనేజీలు, స్కూళ్లు, ఆస్పత్రులపై ఖర్చు పెట్టడం లేదు. వీటికి కేటాయింపులు కూడా తక్కువే. కేవలం పెన్షన్లు, ఉచితబియ్యం ఇవే ఇప్పుడు ప్రధాన ఎజెండాగా అమలవుతున్నాయి. జగన్ హయాంలో బటన్ నొక్కుడుతో రాష్ట్ర ఖజానాను దివాళా తీయించారు. విశాఖలో ఆకశ హర్మ్యాల లాంటి భవంతులను కట్టుకున్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కూడా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులకు డబ్బులు వృధా చేశారు. అప్పనంగా డబ్బులు వెనకేసుకున్నారని ఆరోపిస్తున్న ప్రస్తుత పాలకులు వీటిపై నిజాయితీగా విచారణ జరిపించి, శిక్ష పడేలా చేయలేక పోతున్నారు. పారిశ్రామిక అభివృద్ధి చేసివుంటే కనీసం నిరుద్యోగం తీరేది. ఉత్పాదక రంగం అభివృద్ధి చెందేది. తన ఓటు బ్యాంకు కోసం పాలకులు రాష్ట్రాలను అప్పుల కుప్పగా చేస్తున్న తీరు దారుణం కాక మరోటికాదు. ఎన్ని కుటుంబాలకు నగగదు బదిలీ చేశామన్నది కాదు. ఎంతగా అభివృద్ధి సాధించామన్న లెక్కలు తీయాలి. ఇకపోతే పరిశ్రమలకు ప్రాణాధానం విద్యుత్. వేసవి వచ్చే వరకు ఎంత వినియోగం ఉంటుందో లెక్కలు వేయలేక పోతున్నారు. అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి పెంచుకోవడం లేదా..ఉత్పత్తి ఉన్న ప్రాంతాల నుంచి కొనుగోలు చేయడం లాంటి దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం అసమర్థతకు నిదర్శనం. నిజానికి విద్యుత్ ఉంటేనే అడుగు ముందుకు పడే రోజుల్లో ఉత్పత్తిపై వ్యూహం లేకపోవడం దారుణం. కరెంట్‌పై ఖర్చు అన్నది ఉత్పత్తికి, ఉపాధికి బాట వేస్తుందని గుర్తించడం లేదు. కేంద్రంలోని మోడీ కూడా దీనిని పట్టించు కోవడం లేదు. ఇప్పటికే పెంచిన విద్యుత్ ఛార్జీలతో కరెంట్ బిల్లులు ప్రజలకు వాతలు పెడుతున్నాయి. భారీగా పెరిగిన చార్జ్జీలతో గృహ వినియోగదారులకు షాక్ తగులుతోంది. ఇకపోతే బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారంఏటేటా తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లలును దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాల్సిఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంట లను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది. ప్రతిదానికి కేంద్రంపై చేయిసాచకుండా సొంతంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఆదాయం ఉన్న మేరకు ప్రణాళికలు ఉండాలి. అంతే తప్ప రాజకీయాల కోసం పాలన చేయడం సరికాదు.

# గ్యాస్ ధరలతో అదనపు భారం

**పెరుగుతున్న ధరలతో తీవ్ర ప్రభావం**

హైదరాబాద్ఏప్రిల్ 8( అక్షరంన్యూస్): పెరిగిన పెట్రో,గ్యాస్ ధరలతో వాహనదారులు గొల్లుమంటున్నారు. తెల్లారేసరికి ఎంత పెరుగుతుందో అన్న ఆందోళనలో ఉన్నారు. ఇటీవల పెరిగిన ధరలతో ఒక్కో వాహనదారుడిపై కనీసం 300 వరకు అదనపు భారం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఇవి కాక రవాణారంగంపై పెరుగుదల ప్రభావం పడుతోంది. దీంతో నిత్యావసర ధలరు విపరీతంగా పెరిగాయి. గతంలో మహా అయితే ఏడాదిలో రెండుసార్లు ఇంధనం ధరలు పెరిగేవి. ఇప్పుడేమో తెల్లవారితే ధరల్లో మార్పు కనిపిస్తోంది. అప్పట్లో ధరల పెరుగుదల తెలుసుకుని వినియోగదారులు ముందుగానే పెట్రోల్, డీజల్ పోయించుకునేవారు. ఇప్పుడు ముందు రోజు పెట్రోల్ పోయించుకున్న ధరకు, మరుసటి రోజుకు గమనిస్తే మనకు తెలియకుండానే పైసల్లో పెరుగుతోంది. ఈ పైసలే.. రోజుల వ్యవధిలో రూపాయిల్లోకి చేరుతున్నాయి. పెట్రోల్ నిత్యావసర సరుకులా మారింది. ఈ క్రమంలో పెరుగుతున్న ధరలు భారంగా మారుతున్నాయి. పరోక్ష భారం కూడా ఎక్కువే. పెట్రోల్, డీజల్ ధరలు రోజు వారీగా చూసినప్పుడు పెరుగుదల పైసల్లోనే కనిపిస్తోంది. ప్రత్యక్షంగా వినియోగదారుడిపై



దాని ప్రభావం అంతగా కనిపించదు. కానీ, వాటి ధరల పెంపుతో రవాణా ఛార్జీలు, వస్తువుల తయారీపై భారం పడుతోంది. డీజల్ ధర పెరుగు దలతో వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ట్రాక్టరు, హార్వెస్టర్ అద్దె ధరలు పెరిగి పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయి. ఇవన్నీ వాహనాల్లేని వినియోగదారులపైనా భారం పడుతున్నాయి.

ఇకపోతే తాజాగా వంటగ్యాస్ సిలెండర్లు,పెట్రోల్, డీజిల్ పై వడ్డింపు మొదలైంది. ప్రభుత్వం సోమవారం ఎల్ పిజి ధరను రూ. 50 పెంచింది. ఉజ్వల వినియోగదారులతో పాటు, సాధారణ ప్రజలకూ కూడా గ్యాస్ సిలెండర్ ధర పెరుగుతుంది. అలాగే, పెట్రోలు, డీజిల్ పై ఎక్సైజ్ డ్యూటీని కేం ద్ర ప్రభుత్వం 2 రూపాయలు పెంచింది. కొత్త ధరలు ఏప్రిల్ 8 నుంచే అమలులోకి వచ్చాయి. ఉజ్వల పథకం లబ్దిదారులకు ప్రస్తుతం రూ. 500 గా ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక రూ. 550 చెల్లించాలి. అలాగే సాధారణ వినియోగదారులకు ప్రస్తుతం 803 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక 853 రూపాయలు చెల్లించాలి. హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ప్రస్తుతం గ్యాస్ సిలెండర్‌కు రూ. 855 రూపాయలు చెల్లిస్తున్న వినియోగదారులు ఇక రూ. 905 చెల్లించవలసి ఉంటుంది. చమురు మార్కెటింగ్ కంపెనీలు ఏటా 43 వేల కోట్ల రూపాయలు నష్టపోతున్న కారణంగానే ఎల్ పిజీ ధరలు పెంచవలసి వచ్చినట్లు కేంద్రమంత్రి హార్దీప్ పురి వివరించారు. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం పెంచడం వల్ల రీటైల్ ధరల పై ఎలాంటి ప్రభావం పడదని రెవిన్యూ విభాగం నోటిఫికేషన్ లో పేర్కొంది.

## పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి.

**భద్రాచలం ఐద్వా డిమాండ్**

**ఐద్వా జిల్లా అధ్యక్షురాలు - డి సీతా లక్ష్మి**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 8/ అక్షరం న్యూస్ : పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఐద్వా పట్టణ కమిటీ అధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమములో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి సీతా లక్ష్మి జిల్లా సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి మాట్లాడుతు. బిజెపి ప్రభత్వం వచ్చిన తర్వత ప్రదాన మంత్రి మోడీ గ్యాస్ దరలు పెంచుతు మహిళాలా పై భారాలు మోపుతున్నారు అని అన్నారు. ఒక వైపు గ్యాస్ సబ్సిడీ ఇస్తాము అని చెప్పు అధి పూర్తి అమలుకకుండానే మరో వైపు గ్యాస్ ధారలు పెంచి మహిళను ఇబ్బంధి గురి చేస్తునారు. గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు ఇలా పెంచుకుంటూ పోతే మహిళలు అందరు ఏకం అయ్యి బిజెపి ప్రభత్వం కి బుద్ధి చెప్తారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వ లు మహిళా సమస్యలను మహిళల పై పడుతున్న భారాలను మహిళలాపై జరుగుతున్నా దాడులను అరికట్టె దానిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. గౌరవనీయులు రాష్ట్ర ముక్యమంత్రి రేవంత్ రెడ్డి అదికారంలోకి వేస్తే 6 గారంటీలు ఇస్తాము అని మహిళలకు హామీ ఇచ్చి. అధికారంలోకి వచ్చాక పథకాలు మార్చిపోయారు. ప్రతి మహిళకు 2500 ఇస్తాము అని తులం బంగారం ఇస్తాము అని ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం అని మాయ మాటలు చెప్పి మహిళలను ఇబ్బందికి గురి చేస్తున్నారని అన్నారు. అలాగే బస్ ల సంఖ్య పెంచాలిఅని ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని లేని యెడల పెద్ద యెతున పోరాటాలు నిర్వహిస్తామని ఐద్వా డిమాండ్ చెసింది. ఈ కార్యక్రమం లో జీ రాధ, ఎం సుబ్బలక్ష్మి , జి నాగలక్ష్మి , కే రమణ , కనక శ్రీ , ది నాగలక్ష్మి, సి యేచ్ హైమావతి, పి లక్ష్మి కాంత, ఎస్ కె చోటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## యర్రా శ్రీకాంత్‌కు నివాళులర్పించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 8( అక్షరంన్యూస్)

ఖమ్మం:సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ హఠాన్మరణం చెందగా.. శ్రీనివాస్ నగర్ లో గల వారి నివాసానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం వెళ్లి.. శ్రీకాంత్ మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా.. ఆ మార్క్సిస్టు నాయకుడి కుటుంబ సభ్యులను పరామర్శించి.. ఓదార్చారు. కార్మిక, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో. సీపీఎం నాయకులు వై.లెనిన్, నవీన్ రెడ్డి, జబ్బార్, కాంగ్రెస్ నాయకులు.. ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్, మిక్కిలినేని నరేందర్, కొప్పుల చంద్రశేఖర్, కానుగల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ తీరుపై సర్వత్రా నిరసనలు

**దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారు**

**ప్రముఖ ఆర్థికవేత్తల విమర్శలు**


వాషింగ్టన్,ఏప్రిల్8( అక్షరంన్యూస్)

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలపై విదేశాల్లోనే కాదు.స్వదేశంలోనూ తీవ్రవిమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే అమెరికాలో పలు నగరాల్లో ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేసారు. ట్రంప్ తీరుతో దేశీయ ఆర్థిక రంగం కుదేలవుతుందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. అలాగే ప్రపంచ దేశాలపై ప్రకటించిన ప్రతీకార సుంకాల ప్రభావంతో దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు.. ఆర్థిక మాంద్యం వచ్చే ప్రమాదం ఉందని విమర్శలు చెలరేగాయి. భారీగా అసంబద్ధమైన టారిఫ్‌లను విధించి.. ప్రపంచం మొత్తంపై ఆర్థికయుద్ధం ప్రకటించారు. వాణిజ్య భాగస్వామిగా, మార్కెట్‌గా, పెట్టుబడులకు అనుకూలంగా మన దేశంపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసేలా ముందుకువెళు తున్నారని విమర్శలు వస్తున్నాయి. టారిఫ్‌ల పాలసీ పెట్టుబడులు ఆపేలా, వినియోగదారులు వ్యయాలు నిలిపేసేలా, అమెరికా ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఇవి సాగుతున్నాయని అక్మెన్ అభిప్రాయపడ్డారు.ఇవి పెడదారి పట్టకుండా చూసుకోవాల్సి ఉంది. ఆర్థికమాంద్యం ప్రమాదం ఉందని జేపీ మోర్గాన్ సీఈవో జెమి డిమోన్ తాజాగా అభిప్రాయపడ్డారు. ఆయన వాటాదారులకు విడుదల చేసిన వార్షిక లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. భారత్ వంటి దేశాలను తన దారిలోకి తెచ్చుకొనేకంటే.. వాటితో సన్నిహిత సంబంధాలను పెంచుకోవాలని ఆయన సూచించారు. ఇక భారత్ వంటి నాన్ అలైన్ దేశాల విషయంలో అమెరికానే స్నేహహస్తం చాచి సన్నిహిత సంబంధాలు ఏర్పర్చుకోవాలన్నారు. కీలక వాణిజ్య భాగస్వాములతో లోతైన వాణిజ్య సంబంధాలు కలిగి ఆర్థిక, భౌగోళిక రాజకీయ పరంగా మంచిది. అమెరికా కూటమిలో భాగస్వాములు కాకుండా ఉన్న నాన్ అలైన్ దేశాలైన భారత్, బ్రెజిల్ వంటి వాటితో సన్నిహితంగా ఉండాలి. వారికి వాణిజ్యం, పెట్టుబడుల్లో అమెరికా స్నేహహస్తం అందించాలని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో విధించిన టారిఫ్‌లు ద్రవ్యోల్బణాన్ని పెంచొచ్చు. అది ఆర్థికమాంద్యానికి దారితీయడానికి చాలా అవకాశాలున్నాయి. ఆర్థిక వ్యవస్థ చెప్పుకోదగ్గ స్థాయిలో కుదుపులకు లోనవుతుంది. ఇందులో పన్ను సంస్కరణలు, డీ రెగ్యులేషన్లకు దారితీయడం సానుకూల అంశాలైతే.. పన్ను, వాణిజ్యయుద్ధం, ఏమాత్రం తగ్గుముఖం పట్టని ద్యవ్రోల్బణం, ఆర్థిక లోటు–, ఆస్తుల విలువల గణనీయంగా పెరగడం, అస్థిరత వంటివి ప్రతికూలాంశాలుగా ఆయన విశ్లేషించారు. పన్నుల పెంపు వల్ల దిగుమతి చేసుకొనే వస్తువులే కాదు.. దేశీయంగా తయారైన వాటి ధరలు కూడా పెరుగుతాయన్నారు. ఇవి స్వల్పకాలం కనపడతాయి. ముఖ్యంగా దేశీయ ఉత్పత్తుల ఇన్‌పుట్ ధరలు, డిమాండ్ రెండూ పెరుగుతాయని వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు అతిపెద్ద మద్దతుదారుగా నిలిచిన సంపన్నుడు బిల్ అక్మెన్ కూడా టారిఫ్‌లను తప్పుపట్టారు.

# అల్లు అర్జున్ బర్త్‌డే స్పెషల్

## గంగోత్రితో అరంగేట్రం...అప్పుడే విమర్శలు

### నట విశ్వరూపంతో పుష్పగా రైజింగ్



ఏప్రిల్ 8న అల్లు అర్జున్ పుట్టిన రోజు. 'గంగోత్రి' సినిమాలో హీరోగా.. మెగాస్టార్ చిరంజీవి మేనల్లుడిగా ఎంట్రీ ఇచ్చాడు బన్నీ. ఇక ఆ సినిమా సక్సెస్ అయినప్పటికి ఇతను హీరో ఏంటి? అసలు హీరో మేటీరియలే కాదు అని చాలా మంది విమర్శించారు. కానీ ఆ విమర్శలను అల్లు అర్జున్ ఛాలెంజ్‌గా తీసుకుని తనలోని లోపాల్ని సరిదిద్దుకుని ఆ తరువాత వరుస సినిమాలు తీశాడు. కట్ చేస్తే 'పుష్ప' తో తన సత్తా చూపించాడు బన్నీ. ఇప్పుడు రెండు వేల కోట్ల హీరోగా అల్లు అర్జున్ తన బ్రాండ్‌ను కేవలం ఇండియాలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా స్థిర పడేలా చేశాడు. సక్సెస్ అనేది ఎప్పుడు, ఎక్కడ.. ఏ రూపంలో వస్తుందో తెలియదు. కానీ ప్రయత్నం మాత్రం ఆపకూడదు . ఇక్కడ బన్నీ కూడా అదే చేశాడు. తన కెరీర్ లో 'బద్రీనాథ్', 'వరుడు' వంటి చిత్రాలు మినిమం స్థాయిలో కూడా ఆడలేదు. అలా గడ్డు కాలం నడుస్తున్న టైంలోనే త్రివిక్రమ్‌తో చేసిన జులాయి, సన్నాఫ్ సత్యమూర్తి చిత్రాలు మళ్లీ బన్నీని ట్రాక్‌లోకి తీసుకొచ్చాయి. తిరిగి 'డీజే', 'సరైనోడు' అంటూ మధ్యలో మాస్ హిట్లు బన్నీ ఖాతాలో పడ్డాయి. 'రేసు గుర్రం' తో బన్నీ అందరినీ ఆశ్చర్య పరిచడాడు. అలా అక్కడి నుంచి బన్నీ రెంజ్ మారింది. దీంతో ఎలా అయిన తన మార్కెట్ నేషనల్, ఇంటర్నేషనల్ మార్కెట్‌ను కొల్లగొట్టేలనే సంకల్పంతో సుకుమార్‌తో ప్రయాణం స్టార్ట్ చేశాడు. వీరిద్దరి కాంబోలో 'పుష్ప' అనే ప్రభంజనం పుట్టింది. పుష్ప 1 కి కొన్ని కష్టాలు తప్పనప్పటికి.. రెండో పార్ట్ తో మాత్రం బన్నీ అదరగొట్టేశారు. ఊహించని విధంగా రెండు వేల కోట్లు- రాబట్టాడు. అలా కెరీర్ బిగినింగ్ ఎన్నో విమర్శలు అందుకున్న బన్నీ తెలుగు చిత్ర సీమలో ఇంతవరకు ఎవ్వరికీ సాధ్యం కానీ నేషనల్ బెస్ట్ యాక్టర్ అవార్డుని సాధించాడు. అలా బన్నీ జాతీయ ఉత్తమ నటుడిగా గుర్తింపు పొందడం టాలీవుడ్ కి ఎంతో గర్వకారణం.





## అట్లీ దర్శకత్వంలో బన్నీ సినిమా

### స్పెషల్ వీడియో విడుదల చేసిన మేకర్స్

అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఫ్యాన్స్‌కు స్పెషల్ సర్‌ప్రైజ్ వచ్చింది. స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో బన్నీ సినిమా చేయనున్నట్లు అధికారికంగా వెల్లడైంది. సన్ పిక్చర్స్ నిర్మాణ సంస్థపై ఇది రానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఆయనకు విషెస్ చెప్పింది. మొత్తంగా అల్లు అర్జున్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. పుష్ప 2 ది రూల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అల్లు అర్జున్ ఎలాంటి సినిమా చేస్తున్నాడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు మేకర్స్ గుడ్ న్యూస్ చెప్పారు. తమిళ దర్శకుడు అట్లీతో తన తదుపరి ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాకు సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తుండగా.. అల్లు అర్జున్ 22వ సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి స్పెషల్ వీడియోను విడుదల చేశారు. పుష్ప' సినిమాతో నేషనల్ అవార్డు అందుకొని అల్లు అర్జున్ ట్రెండ్ సెట్ చేశారు. దీని రెండో భాగం భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో బన్నీ తర్వాత ప్రాజెక్ట్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది. హిట్ దర్శకుడు అట్లీతో ఓ సినిమా చేయనున్నట్లు ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఇప్పుడిదే విషయాన్ని ఖరారు చేస్తూ సన్ పిక్చర్స్ పోస్ట్ పెట్టింది. ఈ ప్రాజెక్ట్ వివరాలు పంచుకుంటూ ఓ వీడియో విడుదల చేసింది. ఈ ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు వీడియోలో చూపించారు. అభిమానుల ఊహలకు అందని రీతిలో ఈ సినిమా ఉండనుందని తెలిపారు. ఇందులో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించ నున్నారు. దీని కోసం అట్లీ, అల్లు అర్జున్ లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్‌ఎక్స్ సంస్థను సంప్రదించారు. హాలీవుడ్ తరహాలో విజువల్స్ ఉండనున్నట్లు తెలిపారు. వీఎఫ్‌ఎక్స్ నిపుణులు మాట్లాడుతూ.. ఇప్పటివరకూ ఇలాంటి స్క్రిప్ట్ ఇప్పటివరకూ చూడలే మొదట అల్లు అర్జున్ ,అట్లీ, నిర్మాత కళానిధి మారన్ కలిసి ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు చూపించిన మేకర్స్.. ప్రీ ప్రొడక్షన్ పనుల కోసం లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్‌ఎక్స్ సంస్థను సంప్రదించినట్లు చూపించారు. ఇందులోనే అల్లు అర్జున్‌కు స్క్రీన్ టెస్ట్ చేసిన చేయగా.. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ ప్రాజెక్ట్ చూస్తుంటే.. గ్రాఫిక్స్ ప్రధాన పాత్ర పోషించబోతున్నట్లు తెలుస్తుంది.

## భార్యా పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసిన అల్లు అర్జున్

### విషెస్ చెప్పిన నందమూరి హీరో ఎన్టీఆర్

పుష్ప 2 ది రూల్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న నేషనల్ అవార్డు విన్నర్ అల్లు అర్జున్ తన 43వ పుట్టినరోజును కుటుంబ సభ్యుల మధ్య జరుపుకున్నాడు. ఈ క్రమంలోనే ఆయనకు అభిమానులతో పాటు సినీ ప్రముఖులు బర్త్‌డే విషెస్ తెలిపారు. తాజాగా బన్నీ భార్య స్నేహారెడ్డి కూడా అల్లు అర్జున్ బర్త్‌డేకి సంబంధించిన ఫొటోలను పంచుకుంది. ఫ్యామిలీతో కలిసి అల్లు అర్జున్ కేక్ కట్ చేస్తున్న ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. సినీ ప్రముఖులు బర్త్‌డే విషెస్ తెలిపారు. తాజాగా అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ కూడా అల్లు అర్జున్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాడు. ఈ సందర్భంగా బావ అంటూ ప్రత్యేక పోస్ట్ పెట్టాడు.

జన్మదిన శుభాకాంక్షలు అల్లు అర్జున్ బావ. ఈ సంవత్సరం నీకు మరింత శక్తి, ప్రేమతో పాటు మరిన్ని విజయాలు తీసుకురావాలని కోరుకుంటున్నానంటూ ఎన్టీఆర్ రాసుకొచ్చాడు. దీనిపై స్పందించిన అల్లు అర్జున్.. బావ.. నీ అందమైన శుభాకాంక్షలకు చాలా ధన్యవాదాలు. నీకు మరింత ప్రేమ, శక్తి కలగాలని కోరుకుంటున్నానంటూ బన్నీ రాసుకొచ్చాడు.

## బిజీగా ఉంటేనే.. ప్రశాంతంగా ఉంటా


### నటి రకుల్ ప్రీత్ మనసులో మాట



నేను ఎంత బిజీగా ఉంటే అంత ప్రశాంతంగా ఉంటాను. వరుస షూటింగ్ షెడ్యూల్స్ ఉన్నప్పుడు ఒత్తిడిగా అనిపించదు. షూటింగ్స్ లేనప్పుడు విరామ సమయాల్లో తీవ్ర ఒత్తిడికి గురవుతాను. ప్రతిరోజూ వర్క్‌కు వెళ్లడం, కెమెరాను ఎదుర్కోవడం నా జీవితంలో భాగమయ్యాయి. ఈ దినచర్యే నన్ను ఉన్నత స్థానానికి తీసుకుని వెళ్లింది.... ఎప్పటికీ ఇదే కొనసాగాలని కోరుకుంటున్నానని నటి రకుల్ ప్రీత్ సింగ్ అన్నారు. తన 16 ఏళ్ల కెరీర్‌పై రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... జీవితంలో ఎన్ని ఒడుదొడుకులు ఉన్నా ముందుకు సాగాలన్నారు. టాలీవుడ్, బాలీవుడ్ ప్రేక్షకుల ఆదరణ పొందడానికి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడం కోసం ఎంతో కష్టపడినట్లు చెప్పారు. చిత్రపరిశ్రమలో జయాపజయాలు సహజం. అవి జీవితంలోనూ భాగమే. కెరీర్‌లో స్థిరపడే కొద్దీ మార్పులు వస్తాయి. ఎన్ని కష్టాలు వచ్చినా తిరిగి రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగాలి. కన్నడ చిత్రం 'గిల్లీ'తో తెరంగేట్రం చేసిన రకుల్ దక్షిణాదితో పాటు ఉత్తరాదిలోనూ అవకాశాలు అందుకుంటున్నారు. ఇటీవలే 'మేరే హస్బెండ్ కీ బీవీ'తో పలకరించారు. ఈ సినిమాకు ఆమె భర్త జాకీ భగ్నానీ నిర్మాతగా వ్యవహరించారు. ప్రస్తుతం ఆమె అజయ్ దేవ్‌గణ్, మాధవన్‌లు ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న 'దే దే ప్యార్ దే 2'లో నటిస్తున్నారు. అలాగే నితేశ్ తివారీ దర్శకత్వంలో రానున్న రామయణలోనూ ఆమె శూర్పణఖగా కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

## గర్ల్ ఫ్రెండ్ అంటూ ఎవరూ లేరు

### శ్రీలీలతో అఫైర్‌పై ఆర్యన్ కార్తీక్ పరోక్ష సంకేతం



ప్రేమించుకోవడం విడిపోవడం, డేటింగ్ చేయడం, అన్ని కుదిరితే పెళ్ళి చేసుకోవడం సినీ ఇండస్ట్రీలో కామన్. ఇక, హీరో, హీరోయిన్‌లు కలిసి ఓ రెండు సార్లు బయట కనిపించారు అంటే చాలు.. పుకార్లు స్టార్ట్ అవుతాయి.. వాళ్లు ఏ పని మీద మీట్ అయ్యారు అనేది పక్కన పెడితే.. ఇష్టం వచ్చినట్లు ఊహించు కుంటారు. వీటిపై కొందరు రియాక్ట్ అవుతారు మరి కొందరు అస్సలు పట్టించుకోరు. కాగా, ప్రస్తుతం బాలీవుడ్‌లో గత కొన్ని రోజులుగా హీరో కార్తిక్, నటి శ్రీ లీలతో ప్రేమలో ఉన్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే, అనురాగ్ ఐసు దర్శకత్వంలో కార్తిక్ ఆర్యన్ సినిమాలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ షూటింగ్ సమయంలో కార్తిక్- శ్రీ లీల మధ్య మంచి పరిచయం ఏర్పడింది.. ప్రస్తుతం వీరిద్దరూ డేటింగ్ లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. దీనిపై వీరిద్దరూ ఎక్కడా కూడా స్పందించలేదు. తాజాగా ఓ హిందీ ఛానల్ తో ముచ్చటించి కార్తిక్ ' ఇండస్ట్రీలో నేను ఒక్కడినేనా.. ఇంకా చాలా మంది ఉన్నారు.. వారి గురించి ఎవరూ ఇలాంటివి రాయరు.. నా గురించి మాత్రమే అందరూ పిచ్చి వార్తలు రాస్తుంటారు అని మండిపడ్డారు. ఇక, ఇక్కడ నన్ను సపోర్ట్ చేయడానికి ఎవరూ లేరు అని కార్తిక్ ఆర్యన్ అన్నాడు. బాగా వినండి అందరికీ చెబుతున్నా.. ఇండస్ట్రీలో నాకు సినీ బ్యాగ్రౌండ్ లేదు, సోదరులు, స్నేహితులు, గర్ల్ ఫ్రెండ్ ఎవరు లేరని తేల్చి చెప్పాడు. వీటిని నిరూపించుకోవాల్సిన అవసరం నాకు లేదు.. ఎందుకంటే ఇలాంటి అబద్ధపు పుకార్లు పుట్టించే వారు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు అంటూ పరోక్షంగా శ్రీ లీలతో డేటింగ్ మ్యాటర్ కి ఫుల్‌స్టాప్ పెట్టాడు కార్తిక్ ఆర్యన్.

## పాక్ జట్టుపై మాజీల విమర్శలు

పాకిస్థాన్ క్రికెట్ కు గడ్డు కాలం నడుస్తోంది. అన్ని ఫార్మాట్లలో వరుస ఓటములతో క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటోంది. జట్టు ప్రక్షాళన చేస్తోన్న కూడా, ఆటగాళ్లను మారుస్తోన్న కూడా ఫలితం దక్కట్లేదు. టీ20 వరల్డ్ కప్ 2024, ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో చెత్త ప్రదర్శన చేసిన ఆ జట్టు.. ఆ తర్వాత న్యూజిలాండ్‌తో ఆడిన టీ20, వన్డే సిరీస్‌లోనూ ఘోర పరాజయాన్ని అందుకుంది. దీంతో సొంత దేశ క్రికెట్ మాజీలే.. పాక్ జట్టుపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాక్ జట్టు ఫ్లాప్ షోను ఉద్దేశిస్తూ.. మరోసారి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు, సెలక్షన్ కమిటీపై ప్రశ్నల వర్షం కురిపించాడు పాక్ మాజీ క్రికెటర్ బాసత్ అలీ. ఛాంపియన్స్ ట్రోఫీలో ఒక్క ఫ్రంట్ లైన్ స్పిన్నర్‌తో ఆడటం ఏంటని ప్రశ్నించాడు. ప్రస్తుత కోచ్ ఆకిబ్ జావేద్‌ను.. తన బాధ్యతల నుంచి తప్పించాలని పేర్కొన్నాడు. "సెలక్షన్ కమిటీ రిజైన్ చేయాలి. వారికి జట్టును ఎలా తీర్చిదిద్దాలో, జట్టు కూర్పును ఎలా సెట్ చేయాలో తెలీదు. ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి ఇప్పటి వరకు ఫ్లాప్ షో చేస్తూనే ఉన్నారు. టమాటాలు అమ్ముకునే వారికి కూడా మీ కన్నా ఎక్కువ పరిజ్ఞానమే ఉంటుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో స్పిన్నర్లను ఎందుకు తీసుకోలేదని వారు కూడా అడుగుతున్నారు" అని బాసత్ అలీ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఇదే సమయంలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా కూడా కొనసాగుతోన్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ.. పీసీబీ ఛైర్మన్ పదవి నుంచి తప్పుకుంటారని వార్తలు వస్తోన్నాయి. తాజాగా ఈ విషయమై పీసీబీ స్పందించింది. అందులో ఎటువంటి నిజం లేదని స్పష్టం చేసింది.



## సుహానా ఖాన్‌కు తల్లి పాత్రలో దీపిక




బాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా చక్రం తిప్పుతోన్న దీపికా పదుకొణె తల్లి పాత్రలో దర్శనమివ్వ బోతోంది. . 2007లో 'ఓం శాంతి ఓం' చిత్రంతో ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది మొదటి సినిమాతోనే తన అందం నటనతో హిందీ ప్రేక్షకులను కట్టిపడేసింది. తర్వాత వరుస అవకాశాలు అందుకుంటూ అనతి కాలంలోనే టాలెంట్ తో కోట్లల్లో అభిమానులను సంపాదించుకుంది. అంతేకాదు బాలీవుడ్‌లో అత్యధిక పారితోషికం అందుకుంటు-న్న హీరోయిన్ కూడా దీపికనే. తాజాగా మాతృత్వాన్ని ఆస్వాదిస్తున్న దీపిక చివరగా తెలుగులో 'కల్కి 2898 ఏడీ' చిత్రంలో నటించి దక్షిణాది ఆడియెన్స్‌ను కూడా ఫిదా చేసింది. అయితే ఇలాంటి స్టార్ హీరోయిన్ తాజా సమాచారం ప్రకారం తల్లి పాత్రలో నటించబోతుందట.. బాలీవుడ్ హిట్ జోడీల్లో షారుక్ ఖాన్, దీపికా పదుకొణెల జంట ముందు వరుసలో ఉంటు-ంది. వీరిద్దరి కాంబినేషన్ వచ్చిన 'ఓం శాంతి ఓం', 'చెన్నై ఎక్స్ ప్రెస్','పఠాన్' లాంటి ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలు ఎంతో అలరించగా. ఇప్పుడు ఈ జోడీ మరోసారి తెరపైకి రానుందట. షారుక్ ఆయన కుమార్తె సుహానా ఖాన్ ప్రధాన పాత్రల్లో 'కింగ్' అనే మూవీలో నటిస్తున్న సంగతి తెలిసిందే. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో దీపిక ఓ ప్రత్యేక పాత్రలో నటించబోతున్నట్టు సమాచారం. అది కూడా సుహానాకు తల్లిగా దీపికను ఎంపిక చేసిందట చిత్రబృందం. ప్రతీకార నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నటించడానికి దీపికా కూడా చాలా ఉత్సాహంగా ఉందట. ప్రస్తుతం ఈ విషయంపై ఆమెతో చర్చలు చేస్తోందట చిత్రబృందం. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

## మోహన్‌లాల్‌కు జోడీగా మాళవికా మోహన్

**నెటిజన్ల విమర్శలను తిప్పికొట్టిన నటి**



ఈ మధ్య సీనియర్ హీరోలకి సరైన జోడి దొరకడం లేదు. వారి వయస్సుకి సరిజోడు దొరకక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో కొన్ని సార్లు యంగ్ హీరోయిన్స్‌తో జట్టు- కడుతున్నారు. అప్పుడు కొంత నెటిజన్ల ఆగ్రహానికి గురి కావలసి వస్తుంది. ఆ వయస్సులో యంగ్ భామలతో రొమాంటిక్ ఏంటని తిట్టిపోస్తున్నారు. అయితే మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రస్తుతం హృదయపూర్వం చిత్రంలో నటిస్తుండగా, ఇందులో మాళవిక మోహనన్ కథానాయికగా నటిస్తుంది. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం షూటింగ్ మొదటి షెడ్యూల్ పూర్తయినట్లు- మాళవిక మోహనన్ తెలియజేస్తూ మాళవిక తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టింది.దీనిపై కొందరు నెటిజన్స్ ట్రోల్స్ చేశారు. ముసలి హీరోలు వారి వయసుకు తగిన పాత్రలు కాకుండా ఇలాంటి వాటిపై ఎందుకు ఆసక్తి చూపిస్తారో అని అర్థం వచ్చేలా కామెంట్ చేశాడు. అయితే ఈ కామెంట్‌పై మాళవిక మోహనన్ సీరియస్‌గా రెస్పాండ్ అయింది. సినిమాలో అతను నన్ను ప్రేమిస్తాడు అని నీకెవరైన చెప్పారా, నువ్వే ఏవో కథలు అల్లేసుకొని ఏది పడితే అది మాట్లాడుతున్నావ్.. నువ్వు ఏదో ఊహించుకొని అవతలి వారి నిందిస్తున్నావు అంటూ ఘాటు-గానే బదులిచ్చింది మాళవిక. ఆ తర్వాత ఈ కామెంట్స్ డిలీట్ చేసినట్టు అర్థమవుతుంది. మాళవిక గతంలో కూడా నెటిజన్స్‌కి గట్టిగానే బదులిచ్చింది. తనపై ఎవరైన నెగెటివ్ కామెంట్ చేస్తే అస్సలు ఊరుకోదు. ఈ అమ్మడి కెరియర్ ఇప్పుడు మంచి జోష్‌లో ఉంది. తెలుగు, తమిళంలో వైవిధ్యమైన సినిమాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తుంది. ఇక 'హృదయపూర్వం' సినిమా విషయానికి వస్తే, దీనికి సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆంటోని పెరుంబవూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గత ఏడాది 'తంగలాన్', 'యుధ్ర' సినిమాలతో ప్రేక్షకులను అలరించిన మాళవిక మోహనన్ ప్రస్తుతం 'ద రాజా సాబ్', 'సర్దార్ 2' వంటి క్రేజీ ప్రాజెక్టలలో నటిస్తూ ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధమైంది.

# ఫుల్ ఖుషీలో బెంగళూరు ఫ్యాన్స్



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్యాన్స్ ఫుల్ ఖుషీలో ఉన్నారు. ఆర్సీబీ 2025 ఐపీఎల్ సీజన్‌ని అద్భుతంగా స్టార్ట్ చేసింది. ఆడిన నాలుగు మ్యాచుల్లో కేవలం ఒక మ్యాచ్ మాత్రమే ఓడిపోయింది. ఆరు పాయింట్లతో టేబుల్‌లో మూడో ప్లేస్‌లో ఉంది. చాలా సంవత్సరాలుగా కొంతమంది స్టార్ ప్లేయర్‌లపైనే అతిగా ఆధారపడిన ఆర్?సీబీ ఇప్పుడు బ్యాలెన్స్‌డ్‌గా కనిపిస్తోంది. బలమైన జట్టును నిర్మించి, టీమ్‌ని అద్భుతంగా నడిపిస్తున్న కెప్టెన్ రజత్ పటీదార్‌కే ఈ క్రెడిట్ దక్కుతుంది. అలానే ఓ అరుదైన రికార్డును పటీదార్ సొంతం చేసుకున్నాడు. ఆర్?సీబీ ప్రస్తుత సీజన్ ప్రారంభంలో గ్రాండ్ విక్టరీలు అందుకుంది. టాప్ టీమ్‌లు కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్, ముంబయి ఇండియన్స్ ని హోమ్ గ్రౌండ్‌లో ఓడించింది. వరుసగా ఈడెన్ గార్డెన్స్, చెపాక్ వాంఖడేలో అద్భుత విజయాలు సాధించింది. ఐపీఎల్ చరిత్రలో మరే ఇతర కెప్టెన్ కూడా ఒకే సీజన్‌లో ఇలా చేయలేక పోయాడు. అరుదైన ఘనత సాధించిన మొదటి వ్యక్తిగా పటీదార్ నిలిచాడు.ఐపీఎల్‌లో ఒకే సీజన్‌లో రెండు జట్లు మాత్రమే తమ సొంత స్టేడియంలలో %ఖఖ=, జూఖ, వీ×%లను ఓడించాయి. మొదట పంజాబ్ కింగ్స్ (గతంలో కింగ్స్ %శ×% పంజాబ్ ) 2012లో ఈ ఘనత అందుకుంది. అయితే ఆ జట్టు ఇద్దరు వేర్వేరు కెప్టెన్లు ఆడమ్ గిల్‌క్రిస్ట్, డేవిడ్ హస్సీ నేతృత్వంలో ఓడించింది. తాజాగా ముంబయిపై ఆర్?సీబీ వాంఖడేలో గెలవడంతో అరుదైన రికార్డు అందుకున్న ఏకైక కెప్టెన్‌గా పటీదార్ నిలిచాడు. సోమవారం ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పటీదార్ కేవలం 32 బంతుల్లో 64 పరుగులు చేశాడు. అద్భుతమైన బ్యాటింగ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. మ్యాచ్ తర్వాత ప్రజెంటేషన్ సమయంలో అతడు తన బౌలర్లకు అవార్డును అంకితం చేశాడు.పటీదార్ మాట్లాడుతూ, 'ఇది అద్భుతమైన మ్యాచ్. బౌలర్లు చూపిన ధైర్యం అద్భుతం. నిజాయితీగా చెప్పాలంటే, ఈ అవార్డు బౌలింగ్ యూనిట్‌కే చెందుతుంది. ఈ మైదానంలో బలమైన బ్యాటింగ్ జట్టును ఆపడం అంత సులభం కాదు. ఫాస్ట్ బౌలర్లు తమ ప్లాన్స్‌ని పక్కాగా అమలు చేశారు. ముఖ్యంగా చివరి ఓవర్‌లో కృనాల్ బౌలింగ్ అద్భుతంగా ఉంది.' అని చెప్పాడు.

## రోహిత్‌కు అరుదైన గౌరవం



భారత్ క్రికెట్ చరిత్రలో రోహిత్ శర్మ అత్యుత్తమ కెప్టెన్‌గా నిలిచాడు. మహేంద్రసింగ్ ధోనీ తర్వాత ఒకటి కంటే ఎక్కువ ఐసీసీ ట్రోఫీలు గెలిచిన కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు. వరుసగా టీ20 వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గాడు. దాదాపుగా 15ఏళ్లుగా భారత్?కు ప్రాతినిధ్యం వహిస్తున్న రోహిత్ అనేక విజయాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఇటు టీమ్‌ఇండియాతోపాటు అటు ముంబయి క్రికెట్?లోనూ రోహిత్ తనదైన ముద్ర వేశాడు. ఈ నేపథ్యంలో క్రికెట్?కు అందించిన సేవలకుగానూ ముంబయి క్రికెట్ అసోసియేషన్ రోహిత్?కు అరుదైన గౌరవం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.ముంబయిలో ప్రఖ్యాతిగాంచిన వాంఖడే స్టేడియంలోని ఓ స్టాండ్?కు కెప్టెన్ రోహిత్ శర్మ పేరు పెట్టాలని ముంబయి క్రికెట్ అసోసియేషన్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే రీసెంట్?గా ముంబయి అసోసియేషన్ కౌన్సిల్ మీటింగ్? జరిగింది. ఈ సమావేశంలోనే స్టేడియంలోని ఓ స్టాండ్?కు ప్రముఖుల పేరు పెట్టాలని ప్రతిపాదనలు వచ్చాయట. అందులో రోహిత్ శర్మ పేరు కూడా ఉందని టాక్. క్లబ్ మెంబర్లు కూడా రోహిత్ పేరునే దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. దీనిపై ఏప్రిల్ రెండో వారంలో అధికారిక అనౌన్స్?మెంట్ రానుంది. ఈ నేపథ్యంలో త్వరలోనే వాంఖడేలో హిట్?మ్యాన్ పేరిట ఓ స్టాండ్? చూసే ఛాన్స్ ఉంది. స్టేడియంలో దాదాపు అన్ని స్టాండ్లకు పలువురు మాజీలు, ప్రముఖుల పేర్లు పెట్టారు. దీంతో ప్రస్తుతం ప్రెసిడెంట్ బాక్స్?కు పైన ఉన్న గ్రాండ్ స్టాండ్?కు రోహిత్ శర్మ పేరు పెట్టే అవకాశం ఉంది. కాగా, వాంఖడేలో ఇప్పటికే పలువురి పేర్లు ఆయా స్టాండ్లకు ఉన్నాయి. ఈస్ట్ స్టాండ్?కు సునీల్ గావస్కర్, వెస్ట్? స్టాండ్?కు విజయ్ మర్చంట్, నార్త్ స్టాండ్?కు సచిన్ తెందూల్కర్, దిలీప్ వెంగ్?సర్కార్ పేర్లు ఉండగా, మీడియా గ్యాలరీ బాల్ ఠాక్రే పేరిట ఉంది. 2023 నవంబర్?లోనే ముంబయి క్రికెట్ అసోసియేషన్ సచిన్ లైఫ్? టైమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. నార్త్? గ్యాలరీకి సమీపంలో 22 అడుగుల ఎత్తుగల విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. సచిన్ యాభై ఏళ్ల జీవితానికి నిదర్శనంగా ముంబయి అసోసియేషన్ ఈ విగ్రహాన్ని స్టేడియంలో ఉంచింది.

# విజయం కోసం ఆఖరి వరకు పోరాడాం

**అజింక్యా రహానే కీలక వ్యాఖ్యలు**

ఐపీఎల్ 2025 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) మరో పరాజయాన్ని మూటగట్టుకుంది. మంగళవారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ 4 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన అజింక్యా రహానే.. ఇది చాలా టైట్ గేమ్ అని, విజయం కోసం ఆఖరి వరకు పోరాడమని తెలిపాడు.'ఇది చాలా టైట్ గేమ్. టాస్ సందర్భంగా నేను చెప్పినట్లే 40 ఓవర్ల పాటు పిచ్ ఒకేలా ఉంది. విజయం కోసం మేం సాయశక్తులా ప్రయత్నించాం. ఇదో గొప్ప మ్యాచ్. కేవలం 4 పరుగుల తేడాతో ఓటమిపాలయ్యాం. 230 ప్లస్ రన్స్ చేజ్ చేస్తున్నప్పుడు వికెట్లు కోల్పోవడం అత్యం సహజం.'అని రహానే తెలిపాడు.అయితే తమ ప్రధాన స్పిన్నర్లు అయిన సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి కట్టడిగా బౌలింగ్ చేయకపోవడమే తమ విజయవకాశాలను దెబ్బతీసిందని రహానే అభిప్రాయపడ్డాడు. 'బ్యాటింగ్‌కు ఇది అత్యుత్తమైన వికెట్. అయితే మేం ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేశాం. ముఖ్యంగా మిడిల్ ఓవర్లలో పరుగులను నియంత్రించాం. సునీల్ నరైన్ బంతితో కాస్త ఇబ్బంది పడ్డాడు. సాధారణంగా సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి మిడిల్ ఓవర్లలో ఆధిపత్యం చెలాయిస్తారు. కానీ బౌలర్లకు ఇది కఠినమైన పిచ్.'అని రహానే చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 238 పరుగులు చేసింది. మిచెల్ మార్ష్(48 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 81), నికోలస్ పూరన్(36 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్స్‌లతో 87 నాటౌట్) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు. కేకేఆర్ బౌలర్లలో హర్షిత్ రాణా(2/51) రెండు వికెట్లు తీయగా.. ఆండ్రీ రస్సెల్ ఓ వికెట్ పడగొట్టాడు. లక్నో ఇన్నింగ్స్‌లో మొత్తం 15 సిక్సర్లు నమోదవ్వగా.. మార్ష్, పూరన్‌లే 13 సిక్స్‌లు కొట్టారు.అనంతరం కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 234 పరుగులే చేసి ఓటమిపాలైంది. అజింక్యా రహానే(35 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61) హాఫ్ సెంచరీతో రాణించగా.. వెంకటేశ్ అయ్యర్(29 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 45) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. లక్నో బౌలర్లలో ఆకాశ్ దీప్(2/55), శార్దూల్ ఠాకూర్(2/47) రెండేసి వికెట్లు తీయగా.. ఆవేశ్ ఖాన్, దిగ్వేష్ రతి, రవి బిష్ణోయ్ తలో వికెట్ తీసారు.

## ఐసీసీ ప్రతిష్టాత్మక అవార్డుకు శ్రేయస్ అయ్యర్ నామినేట్




ఐసీసీ ప్రతిష్టాత్మక అవార్డుకు శ్రేయస్ అయ్యర్ నామినేట్

ప్రస్తుతం శ్రేయస్ అయ్యర్ ఐపీఎల్‌లో ఆడుతున్నాడు. పంజాబ్ కింగ్స్ కెప్టెన్ గా ఉన్నాడు. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో జట్టు ప్రదర్శన చాలా బాగుంది. పంజాబ్ కింగ్స్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో టాప్ 4లో ఉంది. ఇంతలో ఐసీసీ శ్రేయస్ అయ్యర్ పేరును ఒక ప్రతిష్టాత్మక అవార్డుకు నామినేట్ చేసింది. ఈ అవార్డు కోసం శ్రేయస్ అయ్యర్ మరో ఇద్దరు గొప్ప ఆటగాళ్లతో పోటీ పడుతున్నాడు. అత్యుత్తమ ఆటగాడిగా పరిగణించబడే ప్లేయర్ కు ఈ గౌరవం దక్కుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో శ్రేయస్ అయ్యర్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి టీమిండియా విజయం కీలకపాత్ర పోషించాడు. మిడిల్ ఆర్డర్ లో బ్యాటింగ్ చేస్తూ శ్రేయర్ అయ్యర్ చాలా పరుగులు చేసి జట్టును బలమైన స్థితిలో ఉంచాడు. ఈ టోర్నమెంట్‌లో మార్చి నెలలో శ్రేయస్ అయ్యర్ మొత్తం 172 పరుగులు చేశాడు. శ్రేయస్ అయ్యర్ భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ గా నిలిచాడు. శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ సగటు 57.33 కాగా.. అతను 77.47 స్ట్రైక్ రేట్ తో పరుగులు చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. టోర్నమెంట్ అంతటా అపజయం లేకుండా నిలిచింది. ఈ విజయంలో శ్రేయస్ అయ్యర్ పాత్ర చాలా ఉంది. ఈ అద్భుతమైన ప్రదర్శన కారణంగా ఐసీసీ శ్రేయస్ అయ్యర్ ను మార్చి నెలలో ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ చేసింది. శ్రేయస్ తో పాటు న్యూజిలాండ్ కు చెందిన జేకబ్ డఫీ, రచిన్ రవీంద్ర కూడా నామినేట్ అయ్యారు. మరో వైపు మహిళల విభాగంలో ఈ అవార్డు కోసం చేతన ప్రసాద్(అమెరికా), జార్జియా వాల్(ఆస్ట్రేలియా), అన్నాబెల్ సదర్‌ల్యాండ్(ఆస్ట్రేలియా) పోటీ పడుతున్నారు.శ్రేయస్ అయ్యర్‌తో పాటు మార్చి నెలకు ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు న్యూజిలాండ్ కు చెందిన ఇద్దరు ఆటగాళ్లను కూడా ఐసీసీ నామినేట్ చేసింది. మొదటి స్థానంలో రచిన్ రవీంద్ర ఉన్నాడు. రచిన్ రవీంద్ర ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుతమైన ఆల్ రౌండ్ ప్రదర్శనను ప్రదర్శించాడు. తన జట్టును ఫైనల్స్ కు తీసుకెళ్లడంతో కీలక పాత్ర పోషించాడు. రచిన్ రవీంద్ర 50.33 సగటుతో, 106.33 స్ట్రైక్ రేట్ తో 151 పరుగులు చేశాడు. రచిన్ రవీంద్ర 3 వికెట్లు కూడా తీసుకున్నాడు.మరో ఆటగాడు జేకబ్ డఫీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడలేదు కానీ పాకిస్థాన్ తో జరిగిన టీ20 సిరీస్ లో అద్భుతంగా బౌలింగ్ చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత పాకిస్థాన్ జట్టు న్యూజిలాండ్ లో పర్యటించింది. రెండు జట్ల మధ్య 5 టీ20 మ్యాచ్ ల సిరీస్ జరిగింది. ఈ సిరీస్ ను న్యూజిలాండ్ 4-1 తేడాతో గెలుచుకుంది. ఈ సిరీస్ లో జేకబ్ డఫీ 13 వికెట్లు పడగొట్టి పాకిస్థాన్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. తన అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనతో జేకబ్ డఫీ ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ లో నంబర్ 1 బౌలర్ అయ్యాడు. ఇప్పుడు ఈ ముగ్గురు ఆటగాళ్లలో శ్రేయస్ అయ్యర్, రచిన్ రవీంద్ర, జేకబ్ డఫీలలో ఒకరిని ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు వరించనుంది. ఐసీసీ ఓటింగ్ అకాడమీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు తమ ఓట్ల ద్వారా విజేతలను నిర్ణయిస్తారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609